# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 04 డిసెంబరు, 2025 | పేజీలు :08


## డ్రాగన్ ఫ్రూట్ సాగు లాభదాయకం



**ప్రజాపక్షం/ధర్మపురి :** డ్రాగన్ ఫ్రూట్ తోట సాగుతో అధిక లాభాలు ఉంటాయని జిల్లా ఉద్యానవన శాఖ ,పట్టు పరిశ్రమ అధికారి శ్యామ్ ప్రసాద్ తెలిపారు. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దోనూర్ గ్రామంలో బుధవారం రైతు బోరె రాజయ్య రెండెకరాలలో సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్ తోటను పరిశీలించారు.అనంతరం గ్రామంలో బంద గంగారాం పందిరి పద్దతిలో ఎకరం విస్తీర్ణంలో సాగు చేస్తున్న బీర తోటను సందర్శించారు. మల్చింగ్ యొక్క ఉపయోగం పేర్కొంటూ,సేంద్రీయ పదార్థాలను ఎక్కువగా వినియోగించాలని సూచించారు.ధర్మపురి ఉద్యానవన అధికారి అర్చన,విస్తరణ అధికారి వేముల వంశీకృష్ణ, సుమన్,రైతులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల నిర్వహణకు
# కట్టుదిట్టమైన ఏర్పాట్లు



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని ఆదేశించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని జిల్లాల కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి కుమార్, వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్ తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ కుముదిని మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు అందేలా రిటర్నింగ్ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న గ్రామీణ ప్రాంతాలలో ఎటువంటి ప్రలోభాలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని అన్నారు. నామినేషన్ల గడువు ముగిసిన తర్వాత పోటీ చేసే అభ్యర్థుల గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పేపర్ల పై ముద్రణ నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని అన్నారు. సింగిల్ నామినేషన్ వచ్చిన గ్రామాలు ఉంటే అండర్ తీసుకోవాలని, సర్పంచ్ పదవుల వేలం ప్రక్రియ ఎక్కడ జరగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఓటర్ స్లిప్పుల పంపిణీకి షెడ్యూలు తయారు చేయాలని, ఓటు ప్రాముఖ్యత పై అవగాహన కల్పించేందుకు స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలకు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు అవసరమైన మేర అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పోలింగ్ సిబ్బంది శిక్షణ, పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగిందని అన్నారు. జిల్లాలో 6 అంతర్ జిల్లాల చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ సమావేశంలోడీఆర్డీఓ శేషాద్రి, డీపీఓ షరీఫుద్దిన్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, జడ్పీ డిప్యూటీ సీఈఓ గీత, నోడల్ అధికారి నవీన్, ఏవో రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భవిత సెంటర్‌కు దివ్యాంగ విద్యార్థులు
# రెగ్యులర్‌గా హాజరు కావాలి



కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** భవిత సెంటర్ కు దివ్యాంగ విద్యార్థులు రెగ్యులర్ గా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల ఆవరణలో నిర్మించిన నూతన భవిత కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిత సెంటర్ లో రిజిస్టరైన విద్యార్థులు తప్పనిసరిగా సోమవారం నుంచి శుక్రవారం వరకు భవిత సెంటర్ కు రావాలని, వారం రోజులలో రెండు సార్లు విద్యార్థులకు ఫిజియోథెరపీ చేయడం జరుగుతుందని, భవిత సెంటర్ లో దివ్యాంగ విద్యార్థుల సంఖ్య పెంచాలని కలెక్టర్ సూచించారు.భవిత సెంటర్ లో చదివే దివ్యాంగ విద్యార్థులకు ప్రతి సంవత్సరం ప్రభుత్వం 5 వేల రూపాయల స్కాలర్ షిప్ అందించడం జరుగుతుందని, దీనిని ప్రతి ఒక్క దివ్యాంగ విద్యార్థులకు అందేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ , జిల్లా విద్యాశాఖ అధికారి శారద, ఎం.ఈ.ఓ సురేందర్ కుమార్ , ఎస్.ఓ కవిత, ఐ.ఆర్.పిలు సంధ్యా రాణి, రజిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రాలతో దివ్యాంగుల
# మానసిక అభివృద్ధి: కలెక్టర్

**ప్రజాపక్షం/కరీంనగర్ :** భవిత కేంద్రాల్లో ప్రత్యేక విద్యా విధానం ద్వారా దివ్యాంగ పిల్లలు మానసికంగా అభివృద్ధి చెందుతారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన భవిత కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రత్యేక పద్ధతిలో విద్యా బోధన ద్వారా దివ్యాంగ విద్యార్థుల్లో ఎంతో మార్పు కనిపిస్తోందని, చిన్న వయసులోనే భవిత కేంద్రంలో చేర్పిస్తే తల్లిదండ్రుల అవసరం లేకుండానే సొంతంగా పనులు చేసుకునే స్థాయికి చేరుకోగలరని తెలిపారు. జిల్లాలో దివ్య దృష్టి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ అంధుల, బధిరుల పాఠశాలలు, భవిత కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నామని, పిల్లల వికాసానికి కృషి చేస్తున్నామని వివరించారు. అధికారులు, ఆసుపత్రుల సిబ్బందికి సైగల భాష నేర్పడం ద్వారా బధిరుల భావాలను అర్థం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. భవిత కేంద్రాల్లో పనిచేస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని అన్నారు. అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ దివ్యాంగుల కోసం జిల్లాలో అనేక కార్యక్రమాలను చేపడుతున్నామని, పాఠశాలల్లో అన్ని సదుపాయాలు కల్పించామని తెలిపారు. అనంతరం మహాత్మా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం బోధన కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో పాఠాలు చదివించి, కొందరు సరిగ్గా చదవకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రతి రోజు పాఠాలు బిగ్గరగా చదివించాలని సూచించారు. బోధనలో ప్రతి విద్యార్థిని భాగస్వామ్యం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపిడిఓ మల్హోత్ర, మిల్కూరి శ్రీనివాస్,శ్రీనివాస్, డిఇ కృష్ణ కుమార్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొన్నారు.



# సైబర్ క్రైమ్‌పై అవగాహన తప్పనిసరి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** సైబర్ నేరాల నుంచి రక్షించుకోవాలంటే అవగాహన తప్పని సరి అని డిజిటల్ జాగ్రత్తలు పెరగాలని సైబర్ క్రైమ్ ఎస్ ఐ జునైద్ సూచించారు. బుధవారం తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో చేపట్టిన ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ అవగాహన కార్యక్రమం సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సైబర్ భద్రతను వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలని అనుమానాస్పద లింకులు, ఓటిపి లు, బ్యాంక్ వివరాలు పంచుకోవద్దు అని సూచించారు.ముఖ్యంగా సామాజిక మాధ్యమాల ద్వారా వ్యక్తిగత సమాచారం, ఫోటోలను ఇతరులతో పంచుకోకూడదని సూచించారు. ప్రస్తుత కాలంలో వాట్సఅప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాను వాడేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైబర్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు ఎక్కువ జాగ్రత్తగా ఉండాలి అని ఏదైనా మోసం జరిగిన వెంటనే 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.




## హిందూ దేవుళ్లను అవమానపరిచే వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** హిందూ దేవుళ్ళను అవమానపరిచే విధంగా వాక్యాలు చేస్తే ఊరుకునేది లేదని బిజెపి సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు ధూమాల శ్రీకాంత్ అన్నారు. బుధవారం సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి సిరిసిల్ల పట్టణ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి హిందువులపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కేటీఆర్ నేను దేవుళ్లను నమ్మ అన్న వ్యక్తినే హనుమాన్ స్వాములతో కూర్చోబెట్టి హనుమాన్ జపం చేయించామని అన్నారు. హిందువులపై అనుచిత వ్యాఖ్యలు చేసే ధైర్యం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. హిందువులను హిందూ దేవుళ్ళ మనోభావాలను దెబ్బతీసే ఏ స్థాయి వ్యక్తినైనా ఊరుకునేది లేదన్నారు. ముఖ్యమంత్రి పదవిలో కూర్చున్న వ్యక్తి హిందూ భావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడడం బాధ్యతా రాహిత్యం అన్నారు. హిందూ సమాజం శాంతిని ప్రేమిస్తుంది కానీ అవమానాన్ని అస్సలు సహించదు అన్నారు. ఇకపై ఎవ్వరైనా హిందూ దేవుళ్లపై అపమానకర వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామం ఎదుర్కొంటారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మ్యాన రామ్ ప్రసాద్, సీనియర్ నాయకులు గూడూరి భాస్కర్, మోర శ్రీహరి అంకారపు రాజు, మెరుగు శ్రీనివాస్, కొండ నరేష్, అధికార ప్రతినిధులు మోర రవి, చొప్పదండి శ్రీనివాస్ దూడం సురేష్, సూరం వినయ్, చొక్కి శ్రీనివాస్, రచ్చ రాహుల్, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ పోరు.. అనుకున్న గుర్తు వస్తుందా!

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** లోకల్‌వార్‌లో నామినేషన్ల సందర్భంగా పంచాయితీ పోరు రసవత్తరంగానే మారింది.మండలం వ్యాప్తంగా మంగళవారం సర్పంచ్ స్థానాలకు మొదటరోజు యాభై,వార్డులవారిగా అరవై నామినేషన్లు వచ్చాయని నోడల్‌అధికారి గుండోజుసత్తయ్య మీడియాతో తెలిపారు.గుర్తుల కేటాయింపు మొదటి పేరు ఆదారంగా అక్షరం ఉంటుందన్నారు.మొత్తంగా సర్పంచులకు 30 గుర్తులు ఉండగా నోటా కూడా ఉంటుంది.ఎన్నికల గుర్తులు ఎలా వస్తుందా అనుకున్న గుర్తు రావాలనే ఆలోచనలో పడ్డారు.ఎన్నికల వేడి రసవత్తరంగా మారింది,డాక్యుమెంటులో తమ ఇంటి పేరు ముందుగా పేర్కొంటారు.సర్పంచుకు సంభందించిన గుర్తులు గులాభిరంగులో ఉండాయని,తెల్లరంగు లో ఉన్న కాగితంలో వార్డుల వారిగా పోటిచేసే అభ్యర్థులు వరుసక్రమంలో ఉంటాయని అన్నారు.వెంకటాపూర్‌లో బీసి మహిళ రుద్రోజు వినీల ,గొల్లపల్లిలో దాసరిగణేష్ తమ ఎన్నికల మేనిఫేస్టో పెట్టి ప్రచారం చేస్తుండటం అందరిని ఓటర్లను ఆశ్చర్యచకితులను చేశారు.ఏదేమైనా గ్రామఅభివృద్ధికి పట్టం కట్టేవారికి ఓటు వేస్తామని అంటున్నారు.

## జగిత్యాల పట్టణ యావర్ రోడ్డు అక్రమ నిర్మాణాలు తొలగించాలి

**ప్రజాపక్షం / జగిత్యాల రూరల్ :** జగిత్యాల గతంలో డివిజన్ కేంద్రంగా ఉన్న జగిత్యాల పట్టణం ప్రస్తుతం జిల్లా కేంద్రంగా గుర్తింపబడిన తర్వాత తెలంగాణలో విద్యా, వైద్యం ఉపాధి మరియు వాణిజ్య పరంగా స్థిర నివాసాలు పెరగటంతో పాటు వాహన రద్దీ పెరగటంతో జగిత్యాల పట్టణం మధ్య నుండి ఉన్నటువంటి యావర్ రోడ్డుగా పిలువబడే నేషనల్ హై వే జాతీయ రహదారిపై మాస్టర్ ప్లాన్ 100 రోడ్డుగా విస్తరించవలెనని డైరెక్టర్ ఆఫ్ టౌన్ ప్లానింగ్ ద్వారా ఆమోదం పొందడం జరిగినదని మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలియచేసారు. వాస్తవంగా యావర్ రోడ్డుగా పిలువబడే నేషనల్ హై వే జాతీయ రహదారి ప్రస్తుత మాస్టర్ ప్లాన్ 100 విస్తరణ చేయవలసి ఉన్నప్పటికి ముందస్తుగా, ఇట్టి యావర్ రోడ్డు గతంలో 1989 నుండి 80 రోడ్డుగా మాస్టర్ ప్లాన్ ఆమోదం ఉండగా, ఒకవైపు తప్పుడు యాజమాన్య పత్రాలతో మున్సిపల్ అధికారులకు మిస్ రిప్రెసెన్షన్ తో అనుమతులు పొంది అక్రమ నిర్మాణాలు చేపట్టబడటంతోపాటు, భవన నిర్మాణాలకు అనుమతులు పొందిన నిర్మాణాదారులు కూడా వారి అనుమతులకు భిన్నంగా సెట్ బ్యాకులు పాటించకుండ వాస్తవంగా ఉండవలసిన 80 రోడ్డు మరియు ఇరువైపులా సెట్ బ్యాకులు పాటించకపోవుటతో రోడ్డు ఇరుకుగా మారటంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జగిత్యాల రెవిన్యూ డివిజినల్ అధికారి మరియు జగిత్యాల మునిసిపల్ కమీషనర్ అధికారి మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలుపుతున్నారు. కావున పై విషయములో ఇట్టి అర్జీని ఇందువెంట జతపరుచుతూ నియమనిబంధనలను అనుసరించి జగిత్యాల రెవిన్యూ డివిజినల్ అధికారి మరియు జగిత్యాల మునిసిపల్ కమీషనర్ అధికారి సమగ్రమైన విచారణ చేసి తగు చర్యలు తీసుకొగలరని మాజీ మంత్రి జీవన్ రెడ్డి కోరారు.

## అగ్ని ప్రమాద బాధితులకు జిల్లా సమైక్య ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితుల కుటుంబాలకు పెద్ద మనసుతో జగిత్యాల జిల్లా సమాఖ్య నుండి సమకూర్చిన ఒక లక్ష 50వేల రూపాయల నగదు ను, ప్రమాదం జరిగిన 30 దుకాణాల యజమానులకు ఒక్కొక్కరికి 5 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం ను బుధ వారం అందజేశారు. అలాగే ముత్యం పేట సరస్వతి గ్రామ సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు 5 క్వింటాళ్ల బియ్యం , 20వేల రూపాయల విలువ గల నిత్యావసర వస్తువులు పంపిణి చేశారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు గ్రామీణ అధికారి సునీత మాట్లాడుతూ ప్రమాదం జరిగిన కుటుంబాలకు మహిళా సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలను మంజూరు చేస్తామని , బాధితుల కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ఆమె తెలియ జేశారు.అనంతరం బాధితులకు ఐదు గ్యాస్ స్టౌ లను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమైక్య అధ్యక్షురాలు సరోజన, జిల్లా ప్రాజెక్టు మేనేజర్స్ రమేష్,నారాయణ,ఏపీఎం గంగాధర్, సి బి ఓ ఆర్డిటర్స్ దేవయ్య, సంతోష్, ముత్యంపేట వివో ఏలు అధ్యక్షులు, సంఘ సభ్యులు , మల్యాల మండల ఏపీఎం దేవరాజ్ పాల్గొన్నారు.




## వంటగ్యాస్ సిలిండర్ల దొంగను పట్టుకున్న పోలీసులు

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల పట్టణంలో గత కొద్ది రోజులుగా వంటగ్యాస్ కు సంబంధించిన కాళీ గ్యాస్ సిలిండర్ లను దొంగతనం చేస్తున్న వ్యక్తిని బుధవారం రోజున పట్టుకున్న జగిత్యాల పట్టణ పోలీసులు. టీపాత్రికేయ సమావేశంలో జగిత్యాల డిఎస్పి వివరాలు వెల్లడించారు. జగిత్యాల పట్టణంలో వంటగ్యాస్ కాళీ సిలిండర్ల దొంగతనానికి పాల్పడుతున్నట్టు ఏడు కేసులు నమోదు కావడం జరిగిందని డిఎస్పీ తెలిపారు. గత కొద్దిరోజులుగా వంటగ్యాస్ కాళీ సిలిండర్ల దొంగతనానికి పాల్పడుతున్న షేక్ సమీర్ చిలుకవాడ జగిత్యాల పట్టణానికి చెందిన వ్యక్తిని జగిత్యాల పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. గత కొద్ది రోజులుగా జగిత్యాల పట్టణంలో ఇండ్లలోకి కాంపౌండ్ వాల్ దుక్కి వెళ్ళి ఖాళీ గ్యాస్ సిలిండర్లను దొంగతనం చేస్తూ అమ్ముకుంటూ ఉండడం జరుగుతుందని, అతని వద్ద ఉన్న 38 సిలిండర్లను రికవరీ చేయడం జరిగింది. ఇతను గతంలో గ్యాస్ గోదాంలో పనిచేశాడు ఆ అనుభవంతోనే గ్యాస్ సిలిండర్ల దొంగతనం చేయడం జరిగిందని, మొదటిసారి దొంగతనం చేసి షేక్ సమీర్ పట్టుపడ్డాడని కాబట్టి అతనిపైన షీట్ ఓపెన్ చేసి అతని అని కదలికలపైన నిఘా పెట్టడం జరుగుతుందని జగిత్యాల డిఎస్పి రవి చందర్ తెలిపారు. ఈ సమావేశంలో జగిత్యాల పట్టణ సీఐ కరుణాకర్, ఎస్ఐలు రవి కిరణ్, సుప్రియ, పోలీసు సిబ్బంది ఉన్నారు.




## పొన్నం అనిల్ కుటుంబానికి గంగుల పరామర్శ

**ప్రజాపక్షం/కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ సోదరుడు పొన్నం శ్రీకాంత్ గౌడ్ మృతి పట్ల మాజీ మంత్రి, కరీంనగర్ ఎంఎల్ఏ గంగుల కమలాకర్ సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం నగరంలోని రేకుర్తిలో గల పొన్నం అనిల్ కుమార్ నివాసానికి వెళ్ళిన ఆయన శ్రీకాంత్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సోమవారం రోడ్డు ప్రమాదంలో శ్రీకాంత్ గౌడ్ మరణించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అనిల్ కుమార్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ కార్పొరేటర్లు సుధగోని మాధవి కృష్ణ గౌడ్, గుగ్గిళ్ల శ్రీనివాస్, నాయకులు కర్ర సూర్య శేఖర్, నేతి రవివర్మ, బిఆర్ఎస్వి నాయకులు చుక్క శ్రీనివాస్, ఓడ్నాల రాజు, మిడిదొడ్డి నవీన్, పాల్గొన్నారు.

## 51వ జూనియర్ బాలికల రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు శ్రీకృష్ణవేణి పాఠశాల విద్యార్థి ఎంపిక

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల పట్టణ కేంద్రానికి చెందిన శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి బి .ఆశ్రితా రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెలక్షన్ c టోర్నమెంట్ లో ప్రతిభ కనబరిచి నల్గొండ జిల్లాలో జరిగే 51వ రాష్ట్రస్థాయి బాలికల కబడ్డీ జట్టుకు బి ఆశ్రిత రెడ్డి ఎంపిక కావడం పట్ల శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ పల్లె రాజు రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ ఉమా హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కబడ్డీ అసోసియేషన్ సభ్యులు ముసుకు మల్లారెడ్డి,సింగారపు తిరుపతి, బొడ్డు నారాయణ, దేవదత్త ప్రభాకర్, వ్యాయామ ఉపాధ్యాయులు నవీన్, బాబు అభినందించారు.

## గుర్తులొచ్చాయి ప్రచారం జోరందుకుంది

**ప్రజాపక్షం/మల్లాపూర్:** గ్రామపంచాయతీల సర్పంచ్ ,వార్డు సభ్యుల ఎన్నికలకు ఎలక్షన్ కమిషన్ అధికారులు అభ్యర్థులకు గుర్తులు కేటాయించడంతో గ్రామాలలో ప్రచారం జోరందుకుంది. ముఖ్యంగా ఏడేళ్లుగా మేజర్ గ్రామపంచాయతీకి సర్పంచ్ లేకపోవడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు బరిలో ఉండడంతో వీరిమధ్య త్రిముక పోటీ రసవత్తరంగా సాగనుంది. కాగా బుధవారం కేటాయించిన గుర్తులతో అభ్యర్థులు ప్రచారం జోరుగా నిర్వహించి ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు.

## బరిలో ఉన్న అభ్యర్థులు వీరే

**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలంలోని 15 గ్రామపంచాయతీ గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థిగా 89 మంది నామినేషన్లు వేశారు. అందులో 31 మంది విత్ డ్రా చేసుకున్నారు. బరిలో 58 మంది ఉన్నారు.అలాగే మండల వ్యాప్తంగా వార్డు సభ్యులుగా 311 మంది నామినేషన్ వేయగా అందులో 41 మంది విత్ డ్రా చేసుకున్నారని 270 మంది బరిలో ఉన్నారని రిటర్నింగ్ అధికారి తెలిపారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో కాంస్య పథకం సాధించిన తుంగూర్ యువతి

**ప్రజా పక్షం/బీర్ పూర్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నం లోని రాజీవ్ ఇండోర్ స్టేడియంలో నవంబర్ 27,28,29,30 తేదీలలో ఒకినావా మార్షల్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో 28 వ జాతీయ స్థాయి కరాటే పోటీలు నిర్వహించగా 21 రాష్ట్రాలకు చెందిన 800 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో ఒకినావా మార్షల్ ఆర్ట్ అకాడమీ కి చెందిన జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన గొల్ల పెల్లి శృతి సీనియర్స్ బ్లాక్ బెల్ట్ కుమితే ( ఫైట్ ) విభాగంలో కాంస్య పథకం సాధించిందని జగిత్యాల జిల్లా స్పోర్ట్స్ కరాటే అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్ తెలిపారు. పథకం సాధించిన క్రీడా కారిణి శృతి ని ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ చీఫ్ ఆఫీసియల్ వసంత్ కుమార్, సీనియర్ కరాటే మాస్టర్ మర్రిపెల్లి లింగయ్య,అనంతుల కాంతారావు, తదితరులు అభినందించారు.

# ప్రతి విద్యార్థి సైబర్ సారథి కావాలి



ప్రజాపక్షం/గోదావరిఖని : డిజిటల్ ప్రపంచంలో ప్రతి విద్యార్థి సైబర్ సారథి కావాలని గోదావరిఖని ఒకటో పట్టణ ఎస్.ఐ.లు రమేష్, అనూషలు అన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ పేరుతో 6 వారాల రాష్ట్రవ్యాప్త సైబర్ భద్రత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం సీఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల, బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఇండో అమెరికన్ స్కూల్‌లో వేర్వేరుగా మొదటి వారం కార్యక్రమానికి సంబంధించి సైబర్ నేరాలు, భద్రతా చట్టాలు, డిజిటల్ హైజీన్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. 1930 హెల్ప్‌లైన్, గోల్డెన్ అవర్ రిపోర్టింగ్, తక్షణ ఫిర్యాదుపై అమలు, ప్రతిరోజూ ఎన్ని కాల్స్ అందుతున్నాయి, ఎంత డబ్బు నష్టం జరుగుతుంది, ఎఐ చాట్‌బాట్, ఎఐ ఏజెంట్ వినియోగం వంటి వాటిపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు సైబర్ నేరగాళ్ల నుంచి రక్షణకై సేఫ్టీ గైడ్‌లైన్స్ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సైబర్ వారియర్, బ్లూ కోల్ట్స్ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిఎం వ్యాఖ్యలపై పోలీస్ స్టేషన్‌లో బిజెపి నాయకుల ఫిర్యాదు

ప్రజాపక్షం/ముత్తారం: గాంధీభవన్ లో నిర్వహించిన సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి హిందువులను అగౌరవించేలా మాట్లాడిన వాక్యాలపై చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా కార్యదర్శి బిరుదు గట్టయ్య, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి తోపాటు పెయ్యల కుమార్ ఆధ్వర్యంలో బుధవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి, హిందువులను అవమానపరిచే విధంగా హిందూ దేవతలపై సిఎం వ్యాఖ్యలు చేశారని అన్నారు. హిందూ మతస్తుల దేవ భక్తిని శంకిస్తూ అవమానకరంగా మాట్లాడి హిందూ భక్తులను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించి, హిందూ మనోభావాలను దెబ్బ తీసినందుకు సిఎంపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మూడు గ్రామ పంచాయతీలో సర్పంచ్ ఏకగ్రీవం

ప్రజాపక్షం/ముత్తారం: పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని నాగారం సర్పంచుగా బెల్లంకొండ శ్రీదేవి,తోట గోపాయ్యపల్లి సర్పంచిగా దొబ్బల రమేష్,మైదుపల్లి సర్పంచిగా పంతంగి లక్ష్మణ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరికి పోటీగా నామినేషన్ వేసిన వాళ్లంతా విత్ డ్రా చేసుకున్నారు.

## దివ్యాంగుల సంక్షేమానికి ఎన్‌టిపిసి కృషి



ప్రజాపక్షం/గోదావరిఖని : ఎన్‌టిపిసి రామగుండంతెలంగాణ పవర్ ప్రాజెక్టు హెడ్‌పోపి సమావేశ మందిరంలో మానవ వనరుల శాఖ(సంక్షేమ విభాగం) ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఎన్‌టిపిసి ఈ.డి.(ఆర్అండ్‌టి) చందన్‌కుమార్ సమంత దీపం వెలిగించగా అధికారులు, ఉద్యోగులు ఎన్‌టిపిసి గీతాన్ని ఆలపించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. దివ్యాంగుల సంక్షేమానికి ఎన్‌టిపిసి చేపడ్తున్న పలు కార్యక్రమాల గురించి జీఎం(ఒఅండ్ఎం)లు మనీష్ అగ్రావల్, ముకుల్ రాయ్‌లు వివరించారు. ఈ విషయమై నిరంతరం ఎన్‌టిపిసి చేపడ్తున్న ప్రయత్నాలు, ఆలోచనల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు



ప్రజాపక్షం/పెద్దపల్లి : పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి రాం రెడ్డి, ఎన్నికల సాధారణ పరిశీలకులు నరసింహారెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు అందేలా రిటర్నింగ్ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న గ్రామీణ ప్రాంతాలలో ఎటువంటి ప్రలోభాలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని అన్నారు.నామినేషన్ల గడువు ముగిసిన తర్వాత పోటీ చేసే అభ్యర్థుల గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పేపర్ల పై ముద్రణ నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని అన్నారు. సింగిల్ నామినేషన్ వచ్చిన గ్రామాలు ఉంటే అండర్ తీసుకోవాలని, సర్పంచ్ పదవుల వేలం ప్రక్రియ ఎక్కడ జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీకి షెడ్యూలు తయారు చేయాలని, ఓటు ప్రాముఖ్యత పై అవగాహన కల్పించేందుకు స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రామగుండం నుంచి పాల్గొన్న పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగిందని అన్నారు.ఈ సమావేశంలోజెడ్పీ సిఈఓ నరేందర్, జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## అంగవైకల్యం శారీరకమే కానీ మానసికం కాదు



ప్రజాపక్షం/పెద్దపల్లి : అంగవైకల్యం శారీరకమే కానీ మానసికం కాదు అని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. బుధవారం జిల్లా సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో కలెక్టరేట్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలో అదనపు కలెక్టర్ డి. వేణు పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ దివ్యాంగులు మనోధైర్యంతో జీవితంలో ఉన్నత శిఖరాలు సాధించే దిశగా పనిచేయాలని, జీవితంలో ఎదిగేందుకు అంగవైకల్యం అడ్డం కావద్దని, పట్టుదలతో, ఆత్మస్థైర్యంతో అంగవైకల్యాన్ని జయించాలని, దానికి అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని, అన్ని రంగాలలో రిజర్వేషన్లు, వసతులను ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, దివ్యాంగులకు న్యాయపరమైన సహాయం అందించేందుకు జిల్లా లీగల్ సెల్ అథారిటీని ఉపయోగించుకుని న్యాయ సహాయం పొందాలని, ప్రతి దివ్యాంగులు సదరం క్యాంప్ హాజరై క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. దివ్యాంగులు ఏకాగ్రతతో ఓపికతో పనులు సాధించే దిశగా కృషి చేయాలని విఫలం చెందితే నిరాశ చెందకుండా మళ్లీ కృషి చేయాలని తెలిపారు.లోపాన్ని మరిచి పట్టుదలతో దివ్యాంగులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని , పట్టుదలతో ఉండాలని ఎవరికి తీసుపోకుండా మంచి నైపుణ్యంతో దివ్యాంగులు ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ డిఫెన్స్ లీగల్ లీడ్, ఎన్. శ్రీనివాస్, డిప్యూటీ చీఫ్, భాను ,అడిషనల్ డిఆర్డిఏ శ్రీనివాస్, సూపరింటెంట్ రాజయ్య, ఎఫ్ ఆర్ ఓ స్వర్ణ లత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ : తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతాచారి 16వ వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ వారి ఫోటోకి పూలమాల వేసి ,కోవత్తులతో ఘనంగా నివాళులర్పించారు . పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన త్యాగధనులు ఎందరో అని, మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడైన కాసోజు శ్రీకాంతచారి మరణం యావత్ దేశాన్ని ఆలోచింపజేసిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సబ్బెడ చంద్రకళ , గోగుల రాజిరెడ్డి ,డా.మంద భాస్కర్ యాదవ్ ,తాడూరి శ్రీమన్ , దామ సదయ్య , సిలివేరి సుధాకర్ ,బోర్ల ధనంజయ్ , తీట్ల మల్లేశం ,ములుగురి నర్సయ్య ,చంటి నరసక్క , ఎండి ఖతిజ , గద్దం లక్ష్మి ,పద్మ పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు బజరంగ్ సేన ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/మల్యాల : కొండగట్టు లో శనివారం జరిగిన అగ్నిప్రమాదంలో నిరాశ్రయులైన బాధిత కుటుంబాలకు అండగా నిలబడి,చేయూత అందించడానికి ముత్యం పేట బజరంగ్ సేన యూత్ ముందుకొచ్చింది.బాధితులను ఆదుకునేందుకు బజరంగ్ సేన సభ్యులు సమకూర్చిన 10 వేల నగదును వారికి అందించారు.ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ గత శనివారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో జరిగిన అగ్నిప్రమాదంలో బొమ్మల దుకాణాలు పూర్తిగా కాలిపోవడం చాలా దురదృష్టకరమని విచారం వ్యక్తంచేశారు.
బాధితులకు ఎల్లవేళల అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో విష్ణువర్ధన్, భగవాన్, శ్రీనివాస్ రాజు, కార్తీక్ , నాగరాజ్,మధు,మనోజ్, రోహిత్, అఖిల్, రోహిత్,సాయితేజ, ప్రణయ్ ,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ముత్యంపేట ఎన్నారై ఆపన్న హస్తం

ప్రజాపక్షం/మల్యాల: జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యం పేట ఎన్నారై వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముత్యంపేట కొండగట్టులో జరిగిన అగ్నిప్రమాద సంఘటనలో సర్వస్వం కోల్పోయిన కుటుంబాలకు 15వేల నగదు బుధ వారం సభ్యులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ముత్యంపేట ఎన్నారై వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మర్రి మల్లేశం,సామల సతీష్, బాలే వంశీకృష్ణ, పంజాల మహేష్,పులి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిసి నాయకుల ముందస్తు అరెస్టు

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుస్నాబాద్ పర్యటనను దృష్టిలో ఉంచుకొని పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా బీసీ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేస్తామంటూ ప్రకటించి అమలు చేయకపోవడం పై బీసీ నాయకులు సీఎం సభకు వెళ్లకుండా పోత్కపల్లి పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. వారిలో బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కందుల సదాశివ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చర్లపల్లి సురేష్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల అశోక్ పటేల్, యూత్ జనరల్ సెక్రటరీ చర్లపల్లి రాజు గౌడ్లు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి టెన్నిస్ పోటీల్లో తృతీయ స్థానం

ప్రజాపక్షం/పెద్దపల్లి : రాష్ట్రస్థాయి ఉమెన్ టెన్నిస్ పోటీలలో పెద్దపల్లి జిల్లా ఉమెన్ జట్టు తృతీయ స్థానం సాధించింది. హైదరాబాదులోని మోహినాబాద్ ఫైర్‌ఫాక్స్ స్పోర్ట్స్ రిసార్ట్‌లో నవంబర్ 28,29,30 తేదీల్లో నిర్వహించిన 12వ తెలంగాణ రాష్ట్ర స్థాయి,ఇంటర్ డిస్ట్రిక్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ప్రతిభ చాటిన పెద్దపల్లి జిల్లా ఉమెన్ జట్టు వివిధ జట్ల పై విజయం సాధించి సెమీఫైనల్ లో హైదరాబాద్ తో తలపడి ఓడిపోయి తృతీయ స్థానంలో నిలిచింది. విజయం సాధించిన జట్టును పెద్దపల్లి జిల్లా టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు కోడం అజయ్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, ప్రధాన కార్యదర్శి బొల్లి సత్యనారాయణ, అసోసియేషన్ సభ్యులు పల్ల సురేష్, దాసరి రమేష్, ఎస్కే ఇక్బాల్, ప్రణయ్, తిరుపతిలు అభినందించారు.

## దివ్యాంగుల దినోత్సవం

ప్రజాపక్షం/గోదావరిఖని : గోదావరిఖని సింగరేణి ఆర్జి1 జీఎం కాలనీలోని కళా ప్రాంగణంలో వర్క్స్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం వేడుకలను బుధవారం నిర్వహించారు. ఎస్వోటూ జీఎం చంద్రశేఖర్ పిల్లల పరుగు పందెం ఆటల పోటీలకు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల దివ్యాంగుల్లో ఉత్సాహం పెరగడంతోపాటు వారిలో ఆత్మస్థైర్యం ఏర్పడుతుందన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.
ఈ కార్యక్రమంలో మనోచైతన్య నిర్వాహకులు డి.కృష్ణకుమార్, ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరి మడ్డి ఎల్లయ్య, బ్రాంచి సెక్రటరి ఆరెల్లి పోషం, అధికారుల సంఘం ప్రతినిధి శ్రావణ్‌కుమార్, డివైపీఎం వేణు, అసోసియేషన్ కార్యదర్శి హన్మంతరావు, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ రమేష్, మనోచైతన్య బోధనా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ‘ఖని’లో మరో ‘కాణిపాకం’!

**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖని పట్టణంలో కాణిపాకం విఘ్నేశ్వరుడు త్వరలో ప్రజలకు దర్శనం కానున్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ ఇప్పటికే రామునిగుండాల గుట్టపై 108 అడుగుల భారీ పంచముఖ అంజనేయస్వామి విగ్రహం ఏర్పాటుకు సంబంధించి నిర్మాణ పనులు వేగంగా చేపడ్తున్నారు. అంజన్నతోపాటు వినాయకుడి విగ్రహాన్ని కూడ ఏర్పాటు చేయాలని ఆయన నిర్ణయించారు. రాజీవ్ రహదారికి అనుకొని రామగుండం నగరపాలక కార్యాలయం ఎదుట మూల మలుపులో 27 అడుగుల భారీ వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. గురువారం ఉదయం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ పూజలు నిర్వహించి విగ్రహా నిర్మాణ పనులను ప్రారంభించనున్నారు. సమీపాన ఆర్‌టిసి బస్టాండు, సిమ్స్ వైద్య, పి.జి. కళాశాలలు, ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రి ఉండటం, ప్రధాన కూడలి కావడంతోపాటు రాజీవ్ రహదారి పక్కనే ఈ వినాయకుడి విగ్రహాన్ని నెలకొల్పుతుండటంతో ఈ ప్రదేశం మరింత అధ్యాత్మిక నిలయంగా,ఆకర్షణీయంగా మారనున్నది. భారీ హనుమంతుడు, వినాయకుడిని ప్రజలతో పాటు భక్తులు దర్శించుకోనున్నారు. దీంతో పరిశ్రమల క్షేత్రంగా విలసిల్లుతున్న రామగుండం ఇక అధ్యాత్మిక క్షేత్రంగా మారనున్నది.



## హిందూ సమాజానికి సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

**ప్రజాపక్షం/నిర్మల్‌రూరల్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్ళను అవమాన పరుస్తూ, హిందూ సమాజాన్ని కించపరిచే విధంగా మాట్లాడడాన్ని నిరసిస్తూ బుధవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు ఆందోళన చేపట్టారు.సీఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో ముస్లిం అంటే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటే ముస్లిం అని మాట్లాడిన రేవంత్ రెడ్డి హిందువులను,హిందూ దేవీదేవతలను ఇలా ఇతర మతస్తుల దేవుళ్లపై వ్యాఖ్యలు చేసే దమ్ముఉందా అన్ని ప్రశ్నించారు. హిందూ దేవుళ్ళను తూలనాడిన సిఎం ముక్కు నేలకురాకి హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు, పట్టణ అధ్యక్షుడు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, జిల్లా బిజెవైయం అధ్యక్షుడు ఒడిసెల అర్జున్, అల్లం భాస్కర్, రామోజీ నరేష్, పట్టణ ఉపాధ్యక్షుడు ఓడ్నాల రాజు, నాయకులు పొన్నం నారాయణ గౌడ్, ఆడెపు సుధాకర్, తోట సత్యనారాయణ, అయ్యన్నగారి రాజేందర్, కొండాజి శ్రావణ్, విజయ్, జప ప్రసాద్, గంజి రాజు, రంజిత్, దిలీప్, సాత్విక్, రాము, మహేష్, రవి, లింగం, బంటి,పట్టణ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలు వాయిదా



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** డిసెంబర్ 10,11,12 తేదీలలో వరంగల్ నగరంలో నిర్వహించవలసిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ.ఎస్.యు)తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను తెలంగాణ రాష్ట్రంలో వచ్చిన స్థానిక సంస్థల ఎన్నికల కారణంగా జనవరి 5,6,7 తేదీలకు వాయిదా వేస్తున్నట్లు సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్ తెలిపారు.బుధవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల మూలంగా రాష్ట్ర మహాసభల నిర్వహణ ఇబ్బంది అవుతున్నందున రాష్ట్ర మహాసభలను జనవరి 5,6,7 తేదీలకు వాయిదా వేస్తున్నట్లు ఈ విషయాన్ని రాష్ట్రంలో ఉన్న విద్యార్థులు,ప్రగతిశీల వాదులు,విద్య అభిమానులు గమనించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటేష్ తదితరలు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



**ప్రజాపక్షం/లోకేశ్వరం:** లోకేశ్వరం మండల కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని,లోకేశ్వరం మండల దివ్యాంగులు ఘనంగా నిర్వహించుకున్నారు.దివ్యాంగులు అందరూ సమావేశం ఏర్పాటు చేసుకొని కేకును కట్ చేసి ఒకరికొకరు.శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.దివ్యాంగుల అందరూ లోకేశ్వరం మండల అధ్యక్షుడు నరసింహా స్వామిని ఘనంగా శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.దివ్యాంగుల అందరూ లోకేశ్వరం మండల అధ్యక్షుడు నరసింహా స్వామిని ఘనంగా శాలువాతో సత్కరించి,శుభాకాంక్షలు తెలియజేశారు. దివ్యాంగుల మండల అధ్యక్షుడు నరసింహస్వామి మాట్లాడుతూ దివ్యాంగులందరూ ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాలని,అంగవైకల్యం శారీరానికి మాత్రమే ఆలోచనకు కాదని మానసికంగా దృఢత్వం కలిగి ఉండాలని మనోవేదనకు గురి కాకూడదని,గట్టి ధైర్యంతో జీవిత పోరాటం చేస్తూ ముందుకెళ్లాలని ఈ సందర్భంగా నరసింహస్వామి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పేరంబుదూరు నరసింహస్వామి,మెండే సుధాకర్,మండల ఉపాధ్యక్షుడు పత్తిరెడ్డి సునిల్,ప్రధాన కార్యదర్శి చెవిటోళ్ల పోశెట్టి, సహాయ కార్యదర్శి లోకేందర్,సలహాదారుడు కార్తీక్ రావు దివ్యాంగులు పాల్గొన్నారు.

## అందరి జీవితాల్లో క్రిస్మస్ పండుగ వెలుగులు



**ప్రజాపక్షం/ముత్తారం :** యేసుక్రీస్తు జన్మ అత్యంత పవిత్రమైనదని తెలంగాణ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్ అన్నారు. బుధవారం మంథని మండలం సిరిపురం గ్రామ సెనగోగు ప్రార్థన మందిరంలో మంథని మండల యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ (ఎంఎంయూపీఎఫ్) ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ సంతోషం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సహ పంక్తి భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని డివిజన్ పాస్టర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కాంపెల్లి దాస్, జాన్ పాల్, ఎంఎంయుపిఎఫ్ అధ్యక్షులు కలువల సామెల్, ప్రధాన కార్యదర్శి సుందిళ్ల అబ్రహం, ఉపాధ్యక్షులు ఆరుమల్ల ఎలీషా, సహాయ కార్యదర్శి అక్కపాక జోసెఫ్, కోశాధికారి మంథని మార్కు, కార్యనిర్వాహక సభ్యులు దూడ మహేష్, అజ్మీరా దయరాజు, నిట్టూరి సత్కీర్తి, బడికెల సాత్విక్, కన్నూరి కృపావరం, వడ్ల డేవిడ్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుక కోసం..

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** సర్పంచ్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి లకావత్ మమత చందులాల్ గారిని బిజెపి పార్టీ అభ్యర్థి3వ వార్డు మెంబర్ భూక్యా వెంకన్న అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం గోవిందరావుపేట మండలంలోని పస్రా గ్రామంలో గ్రామ టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ ఉమ్మడి నాయకులతో కలిసి నేతాజి నగర్ గ్రామంలో గడపగడపకు ఇంటింటా ప్రచారంలో పాల్గోన్న మం డల ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి ఓటర్లతో వారు మాట్లాడుతూ ఎన్నికలు వస్తేనే కాంగ్రెసోళ్లకు పథకాలు గుర్తుకొస్తాయని ఎన్నికల తర్వాత వాటి ఆమలును దాటవేస్తారని స్థానిక సంస్థల ఎన్నికల వేళ రెండు సంవత్సరాల అయిన ఇచ్చిన హామీలను ఇంతవరకు ఎందుకు చేయలేదో ప్రజలు ఆలోచన చేయాలన్నారు పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని కోరుకుందని ఏనాడు ప్రజలకు పథకాల ఆశ చూపలేదని ప్రజల అవసరాలని గుర్తించి పథకాలకు రూపకల్పన చేసిన చరిత్ర గత ప్రభుత్వం మాజీ సీఎం కేసీఆర్ గారిదే అని వారు అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం ఇచ్చి అరిగోస పడుతున్నామని మళ్లీ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటు వేస్తే ఆగమైపోతామని అన్నారు సర్పంచ్ అభ్యర్థి లకావత్ మమత చందులాల్ గారిని అలాగే 3వవార్డు మెంబర్ భూక్యా వెంకన్న గారిని అశీరకవదించాలని పేద వర్గాలకు అండగా నిలిచి బారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు ఏనుగు రవీందర్ రెడ్డి మద్దినేని తేజరాజు కర్రశివుడు తక్కళ్ళపల్లి దేవందర్ రావు గ్రామ అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాసా చారి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



**ప్రజాపక్షం/ముత్తారం:** మంథని మండలం భవిత కేంద్రంలో బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. అలాగే దివ్యాంగ విద్యార్థుల పోషకులకు వివిధ రకాల డిజేబులిటీస్ గురించి అవగాహన ఉన్నత స్థానాలలో ఉన్న దివ్యాంగ ప్రముఖుల గురించి వివరించడం జరిగింది. అలాగే సమాజంలో దివ్యాంగులను సమానంగా చూడాలని వారిలో ఉన్న ప్రతిభను ప్రోత్సహించాలని వారు వివిధ రంగాలలో అభివృద్ధి చెందేందుకు సహాయం చేయాలని మండల విద్యాధికారి లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దివ్యంగ విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దాసరి లక్ష్మి , ఫిజియోథెరపిస్ట్ శంకర్ విలీన విద్యా బోధకులు శ్రీనివాస్, సురేష్ , సౌజన్యంతో పాటు దివ్యంగ విద్యార్థుల పోషకులు పాల్గొన్నారు.

## జాతీయ జంబూరిలో స్కాట్స్ విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/గోదావరిఖని :** భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ సింగరేణి డిస్ట్రిక్ట్ అసొసియేషన్ ఆధ్వర్యంలో లక్నో ఉత్తరప్రదేశ్‌లో గతనెల 23 నుంచి 29 వరకు జరిగిన 19వ జాతీయ జంబూరిలో సింగరేణి రామగుండం ఆర్జీ1 ఏరియా నలుగురు స్కాట్స్, అయిదుగురు గైడ్స్ విద్యార్థులు, భూపాలపల్లి నుంచి ఇద్దరు స్కాట్స్, ఒక గైడ్ విద్యార్థులతోపాటు యూనిట్ లీడర్లు బుచ్చయ్య, దేవేందర్, కుమార్, లక్ష్మి కుమారిలు పాల్గొన్నారు. వీరూ పలు అంశాలపై జరిగిన ప్రదర్శనల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరించారు. ఎ, బి గ్రేడ్‌లను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం విద్యార్థులను జీఎం డి.లలిత్‌కుమార్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పీవో హన్మంతరావులు అభినందించారు.

## ఏడాది పూర్తి, తహసీల్దారుకు సన్మానం

**ప్రజాపక్షం/గోదావరిఖని :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల తహసీల్దారుగా తూము రవీందర్ పటేల్ బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా ఆయనను కార్యాలయ అధికారులు, సిబ్బంది, గ్రామ పరిపాలన అధికారులు శాలువాతో సత్కరించి అభినందించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న తహసీల్దారును పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహల్దారు మల్యాల తిరుపతి, గిర్ధావర్లు శ్రీమాన్, రమేష్, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

## సిఐటియు తెలంగాణ రాష్ట్ర ఐదో మహాసభ

**ప్రజాపక్షం/గోదావరిఖని :** మెదక్ పట్టణంలో ఈనెల 7న చేపట్టనున్న సిఐటియు తెలంగాణ రాష్ట్ర ఐదో మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి కోరారు. రామగుండం పట్టణంలో ర్యాలీ, బహిరంగసభకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సభకు అఖిల భారత అధ్యక్షులు డాక్టర్ హేమలత, ఉమ్మడి రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి బివి.రాఘవులు, అఖిల భారత కోశాధికారి ఎం.సాయిబాబా, తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్‌లు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఎం.రామాచారి, ఎన్‌టిపిసి, రామగుండం ఏరియా కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి, నాయకులు మగ్గిడి ఎల్లయ్య, కీర్తి వెంకటేష్, రమేష్, వొడ్నాల తిరుపతి, కౌసల్య, అనుష, మంజుల, సారయ్య, కనకలక్ష్మి లు పాల్గొన్నారు.

# నామినేషన్ పత్రాలను నిబంధనల ప్రకారం పరిశీలించాలి

కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాపక్షం/బెల్లంపల్లి:** రాష్ట్రంలో రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నామినేషన్ పత్రాలను నిబంధనలకు లోబడి పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం బెల్లంపల్లి మండలంలోని బూదకుర్ద్ గ్రామపంచాయతీలో నామినేషన్ల పరిశీలన ప్రక్రియను ఆయన పరిశీలించారు. అభ్యర్థులు సమర్పించిన పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. నామినేషన్ నుండి ఫలితాల వరకు ప్రతి దశలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అర్హులు, అనర్హుల జాబితా పూర్తి వివరాలతో రూపొందించాలని, ఎన్నికల గుర్తుల కేటాయింపులో జాగ్రత్త వహించాలని ఆదేశించారు. విధులు కేటాయించిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటిస్తూ ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అంతకుముందు బెల్లంపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యాసంస్థల బలోపేతానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మహేందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** నస్పూర్ లైన్ షిఫ్టింగ్ 33 కెవి పనులు జరుగుతున్నందున గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఎఇ రామచందర్ తెలిపారు. శ్రీరాంపూర్ లోని ఆర్కె 6, కేతన్ పల్లి సబ్ స్టేషన్ తోపాటు ఆవడం సబ్ స్టేషన్ పరిధిలో ఈ అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. జైపూర్ సెక్షన్ 33 కెవి కుందారం ఫీడర్ లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు వివరించారు. ఆ సమయంలో ప్రత్యామ్నాయ సరఫరా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

## గాంధీ హాస్పటల్ సూపరింటెండెంట్‌ను కలసిన దళిత నాయకులు

**ప్రజాపక్షం/నిజాంపేట్:** రోగుల సమస్యలపై అత్యవసరంగా గాంధీ హాస్పిటల్ సూపరిండెంట్ కలసిన దళిత నాయకులు, సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్ లో బుధవారం రోజున గాంధీ హాస్పిటల్ సూపరిటెండెంట్ వాణి మేడం ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మాలల హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మల మైసయ్య మాట్లాడుతూ హాస్పటల్లోని రోగుల సమస్యల గురించి వివరించగా అందుకు ఆమె స్పందించి, రోగులకు ఎటువంటి సమస్యలు ఉన్న మాకు తెలియజేస్తే సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా చూస్తామని కొన్ని మా దృష్టికి రాక పోయినా మీలాంటి వారి ద్వారా సమస్యలు మాకు దృష్టికి వస్తే శాఖ పరమైన వ్యవస్థను సరిచేసేందుకు మాకు రోగుల పట్ల పేషెంట్ పట్ల ఎప్పటికప్పుడు ట్రీట్మెంట్ అందించడానికి రెడీగా ఉన్నామని రోగులకు సమస్యలు రాకుండా వెంటనే పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. రోగులపట్ల డాక్టర్ గాని అటెండర్ గాని వాచ్మెన్ గాని ఉసురుగా ప్రవర్తిస్తే నా దృష్టికి తేవాలని తెలిపారు.

## ఎస్.ఎస్.ఎ ఆధ్వర్యంలో దివ్యాంగుల దినోత్సవం

**ప్రజాపక్షం/నేరడిగొండ:** నేరడిగొండ మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని సర్వ శిక్ష అభియాన్(ఎస్.ఎస్.ఏ) ఆధ్వర్యంలో దివ్యాంగుల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ భూమారెడ్డి హాజరై మాట్లాడుతూ సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో అందుతున్న సేవలు గురించి వివరించడం జరిగింది. అనంతరం దివ్యాంగులకు ఫిజియోథెరపీకి సంబంధించిన వ్యాయామాలు ఎలా చేయాలి ఫిజియోథెరపీ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం. భూలత సూద వేణి, జితేందర్, ఐఆర్పి సుకన్య,శ్రీనివాస్, వేణు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# దేవతలపై వ్యాఖ్యలకు నిరసనగా సిఎం దిష్టిబొమ్మ దహనం



**ప్రజాపక్షం/మంచిర్యాల:** రాష్ట్ర ముఖ్యమంత్రి హిందూ దేవి దేవతలపై, హిందూ సమాజంపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి మంచిర్యాల కార్పొరేషన్ గర్మిళ్ల జోన్ అధ్యక్షులు అమీరిశెట్టి రాజుకుమార్ అన్నారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రాజుకుమార్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో దేవుళ్ళ మీద ఒట్టు పెట్టి హామీలు ఇవ్వడం మర్చిపోయారా అని ప్రశ్నించారు. హిందూ సమాజం అన్నా, హిందూ దేవుళ్లన్నా ముఖ్యమంత్రికి చిన్నచూపుగా మారిందని విమర్శించారు. ముస్లిం, క్రిస్టియన్ వర్గాలను ఇలాగే అవహేళనగా మాట్లాడే ధైర్యం ఉందా అని నిలదీశారు. ఆరు గ్యారెంటీలు, అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ఇష్టారాజ్యంగా మాట్లాడితే బిజెపి చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు. ప్రజలంతా పాలనను గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ఇకముందు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే రాష్ట్రంలో ఏ గుడిలోనూ అడుగుపెట్టనివ్వబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ జోన్ అధ్యక్షులు కుర్రె చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి మద్ది సుమన్ యాదవ్, రెడ్డిమల్ల అశోక్, పచ్చ వెంకటేశ్వర్, ముద్దం మల్లేష్, సిపతి శ్రీను, రాజా బాబు, గాదె శ్రీనివాస్, ఎలికపెల్లి పవన్ కుమార్, పందిళ్ళ రాజేష్, షనకొండ మణికంఠ, కంట్ల రాజశేఖర్, మీనా సూరి, నేరేళ భరత్, సాయి, కొత్తపల్లి సుజిత్, దుగుట కిరణ్, జాడి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలు మాటలుకాదు,అమలు కావాలి..!



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే/ఐజేయు)ఆధ్వర్యంలో గురువారం హైదరాబాదులోని సమాచార శాఖ కార్యాలయం వద్ద నిర్వహించిన మహాధర్నా ఉద్యమంలో నిర్మల్ జిల్లా జర్నలిస్టులు ఏకమై,తమ హక్కుల సాధన కోసం గట్టిగా స్వరం వినిపించారు.ప్రభుత్వ హామీలు ఏళ్ల తరబడి అమలుకాకపోతుండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది.మహాధర్నాకు నిర్మల్ జిల్లా నుండి జాతీయ కార్యవర్గ సభ్యులు రాజశేఖర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రమోద్,నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు హన్మండ్లు తదితరులు పాల్గొని పోరాటానికి బలం చేకూర్చారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై నినాదాలతో వేదికను మార్మోగించారు. జర్నలిస్టుల కోసం ప్రభుత్వం ప్రకటించిన ఇళ్ల స్థలాల మంజూరీ,అక్రిడేషన్ కార్డుల జారీ,హెల్త్ కార్డుల పంపిణీ వంటి కీలక హామీలు ఇప్పటికీ అమలు కాకపోవడం ఆగ్రహం రేపుతోందని నాయకులు మండిపడ్డారు.కేవలం మాటలు,ప్రకటనలు కాకుండా, కనిపించే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు."జర్నలిస్టులు ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకొస్తారు...కానీ వారికే కనీస భద్రత, గౌరవం, ఆరోగ్య సదుపాయం లేకపోవడం దురదృష్టకరం.వాగ్దానాలు కాదు ఇక చర్యలు కావాలి"అని నాయకులు గట్టిగా హెచ్చరించారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తే, రాష్ట్రం మొత్తం ఉద్యమంతో ఉప్పొంగేలా చేయడానికి టీయూడబ్ల్యూజే సిద్ధంగాఉందని వారు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభం అయిన మీడియాను ప్రభుత్వం తక్కువగా అంచనా వేయకూడదని హెచ్చరిక చేశారు.

# సిఎం వ్యాఖ్యలు సరికాదు..

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని తెలంగాణ చౌక్ వద్ద బిజెపి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బిజెపి నాయకులు దగ్ధం చేశారు.గత కొన్ని రోజులా క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందువుల,హిందూ దేవుళ్ళపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు బిజెపి పిలుపునిచ్చిందని బిజెపి నాయకులు తెలిపారు. అందులో భాగంగానే ఖానాపూర్ పట్టణ కేంద్రంలో బిజెపి నాయకులు ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేసారు.ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కేవలం ముస్లిం పార్టీ అని పేర్కొనడం, ఆయన విజ్ఞతకే చెల్లిందన్నారు. హిందువులను, హిందూ దేవతలను కించపరిచే విధంగా మాట్లాడితే తెలంగాణలో పుట్టగతులు లేకుండా చేస్తామని హెచ్చరించారు.ఒకప్పుడు పదవి ఉందన్న గర్వంతో కెసిఆర్ కూడా హిందూ గాళ్లు బొందు గాళ్లు అని అనుచిత వ్యాఖ్యలు చేసి పదవి కోల్పోయాడని ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా ఆయన శిష్యుడు అనిపించుకున్నాడని, హిందువులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి ముక్కు నేలకు రాసి హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు బిజెపి నాయకులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కీర్తి మనోజ్ కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొండవేణి రమేష్, జెట్టి సురేందర్, నాయకులు రాపెల్లి రవీందర్, దుర్గి అజయ్, అన్నపెన్న శేఖర్, సాయి, పంబల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణకు ప్రజలు సహకరించాలి

మున్సిపల్ కమీషనర్ మురళీ కృష్ణ

**ప్రజాపక్షం/చెన్నూరు:** ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రోడ్డు విస్తరణకు ప్రజలంతా సహకరించాలని చెన్నూర్ మున్సిపల్ కమీషనర్ మురళీ కృష్ణ కోరారు. మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ చౌక్ నుండి రావిచెట్టు వరకు గల ప్రధాన రహదారి విస్తరణ కోసం టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి హద్దులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటపల్లి, వేమనపల్లి మండలాల నుండి నిత్యం వేలాది వాహనాల రాకపోకలు సాగుతుండటంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. పట్టణ ప్రజలు పడుతున్న ఇబ్బందులను మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకువెళ్లగా రోడ్డు విస్తరణకు అనుమతించారని పేర్కొన్నారు. రోడ్డుకు ఆనుకొని ఉన్న దుకాణదారులు సహకరిస్తే నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గాయపడిన కార్మికులకు ఐఎన్‌టియుసి నాయకుల పరామర్శ



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్:** శ్రీరాంపూర్ ఏరియాలోని గనులలో విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు గాయపడిన ఉద్యోగులను ఐఎన్‌టియుసి నాయకులు పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఆర్కె 7, ఆర్కె న్యూటెక్ గనులలో జరిగిన వేర్వేరు సంఘటనల్లో గాయపడిన వారిని గురువారం ఐఎన్‌టియుసి సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు నేతృత్వంలో పరామర్శించారు. బుధవారం రాత్రి బదిలీలో షార్ట్ ఫైర్ గుర్రాల మహేందర్ కేబుల్ వైరు తీస్తుండగా నడుము కండరాలు పట్టుకుపోయాయని, జనరల్ అసిస్టెంట్ చెప్పాల శ్రీనివాస్ ఎస్‌డిఎల్ కేబుల్ పనులు చేస్తుండగా మోకాళ్ళకు గాయమైందని తెలిపారు. అలాగే ట్రామర్ దేవేందర్ ఎస్‌డిఎల్ కేబుల్ తగిలి గాయపడినట్లు పేర్కొన్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి సిఎంఓతో మాట్లాడారు. కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఉపాధ్యక్షులు గరిగస్వామి, జనరల్ సెక్రటరీ ఏనుగు రవీందర్ రెడ్డి, ఆర్కె 7 పిట్ సెక్రటరీ రౌతు సత్యనారాయణ, ఏరియా ఆసుపత్రి పిట్ సెక్రటరీ మేకల రాజన్న, అసిస్టెంట్ సెక్రటరీలు వెంకటేష్, మంతెన సమరం పాల్గొన్నారు.

## శ్రీకాంత్ చారి వర్ధంతి..



**ప్రజాపక్షం/బైంసా:** బైంసా పట్టణంలో జనసేన పార్టీ,విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో వీరుడికి జోహార్లు అర్పిస్తూ ఉద్యమ వందనాలు తెలియచేయడం జరిగింది.తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంత్ చారి,మహనీయుడి వర్ధంతి ని జనసేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సుంకెట మహేష్ బాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాంత్ చారి త్యాగాలను యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు కొనసాగాలి.శ్రీకాంత్ చారి జయంతి,వర్ధంతిలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి.శ్రీకాంత్ చారి జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆత్మార్పణం చేసుకున్న శ్రీకాంతాచారి అమరత్వాన్ని తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువరదన్నారు.ఇలాంటి విరుడిని కన్న వారి తల్లిదండ్రుల కు పాదాభివందనాలు తెలియచేస్తున్నాం.గత ప్రభుత్వం ఆ కుటుంబాన్ని నిర్లక్ష్యం చేశారు.కనీసం ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకాంత్ చారి కటుంబం లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, భూమి, ఇల్లు అన్ని విధాలుగా ఆదుకోవాలని జనసేన పార్టీ డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షుడు రామోజి వార్, గంగాప్రసాద్, సంతోష్,నర్సయ్య,సాయినాథ్, సురేష్, జాదవ్ ప్రదీప్, శ్రీనివాస్, అనిల్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల సమస్యల పరిష్కారానికి 'విద్యుత్ వేదిక'

**ప్రజాపక్షం/మోర్తాడ్:** మోర్తాడ్ మండల కేంద్రంలో బుధవారం రోజు 33/11కెవి విద్యుత్ ఉప కేంద్రంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కొరకు పరిష్కార వేదికను ఏర్పాటు చేశారు. ఈ పరిష్కార వేదికలో విద్యుత్ వినియోగదారుల సమస్యలపై విద్యుత్ శాఖ అధికారి సిజిఆర్ఎఫ్ ఛైర్ పర్సన్ నారాయణ మాట్లాడుతూ.. ఎర్రగట్ల, కమ్మర్‌పల్లి, మోర్తాడ్, జక్రీరాబాద్, సెక్షన్లలో 40000 విద్యుత్ కనెక్షన్ ఉన్నాయని అన్నారు. ప్రతి సోమవారం విద్యుత్ శాఖ వారు ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నారని వినియోగదారులు వారికి విద్యుత్ సమస్యలు ఉంటే ప్రజావాణిలో ఫిర్యాదు చేయవచ్చన్నారు. రైతులు వారి వారి విద్యుత్ మోటార్ల వద్ద కెపాసిటర్లు బిగించుకోవాలని సూచించారు. కెపాసిటర్లు బిగించుకోవడం వల్ల విద్యుత్ హెచ్చు తగ్గులు కలగకుండా ఉంటుందని ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. అలాగే విద్యుత్ బిల్లులను కూడా సకాలంలో చెల్లించాలని అన్నారు. విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక విజయవంతంగా కొనసాగింది. అలాగే విద్యుత్ సరఫరాలో ఎలాంటి సేవ లోపమున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికి ఉన్న సిజేఆర్ఎఫ్ ఫోరంకు ఫిర్యాదు చేయవచ్చని ఆయన పేర్కొన్నారు. ఫిర్యాదును రాతపూర్వకంగా గాని సర్వీస్ కనెక్షన్ నెంబర్ మీటర్ యొక్క పూర్తి వివరములతో పోస్టు ద్వారా గాని, మెయిల్ ద్వారా గాని వ్యక్తిగతంగా గాని వాట్సాప్‌కు గాని పంపవచ్చునని ఆయన తెలిపారు. ఫిర్యాదు చేయుటకై ఎలాంటి రుసుములు చెల్లించనక్కర్లేదని అన్నారు. ఫిర్యాదు చేయుటకు అడ్వకేట్‌ని కూడా పెట్టవలసి అవసరం లేదన్నారు. ఫిర్యాదు దారుల నుంచి మరింత వివరములు తెలసుకొనటకు అవసరమైన ఎడల ఫోరం సభ్యులు విద్యుత్ వినియోగదారుల వద్దకే వెళ్లి సమస్యల పరిష్కారానికి కావల్సిన వివరాలు సేకరిస్తారన్నారు. సిజేఆర్ఎఫ్ సభ్యులు పరిష్కరించు సమస్యలు విద్యుత్ సరఫరాలో తరచుగా వచ్చు అంతరాయంలు విద్యుత్ హెచ్చ తగ్గు సమస్యలు విద్యుత్



మీటర్ సమస్యలు విద్యుత్ మీటర్ ఎక్కువ తిరుగట ఆగిపోవుట కాలిపోవుట విద్యుత్ బిల్లులో సమస్యలు, ఎక్కువ బిల్లులు వచ్చుట కొత్త సర్వీసులు గాని అదనపు లోడు ఇచ్చుటకు నిరాకరణ లేక జాప్యం డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ సమస్యలు ఓవర్ లోడ్ కాలిపోవుట తరలించుట విద్యుత్ బిల్లులో పేరు మార్చుట ఎల్‌టీ కేటగిరి మార్చుటకు ఫేజ్ మార్పుటకు విద్యుత్ సరఫరాకు సంబంధించిన ఇతర సమస్యలు ఉన్నచో సిజేఆర్ఎఫ్‌కు ఫిర్యాదు చేయవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్నికల్ మెంబర్ ఈ రామకృష్ణ, ఎస్.సత్యనారాయణ మెంబర్ ఫైనాన్స్ రాజాగౌడ్, డీఈ రఘు, మోర్తాడ్ ఏడీఈ నాగేశ్వర రావు, స్థానిక ఏఈ రమేష్, లైన్ ఇన్స్‌స్పెక్టర్ గంగారాం, లైన్‌మెన్ అజయ్, విద్యుత్ శాఖ సిబ్బంది, విద్యుత్ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** ఖానాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో యునాన్ మస్ వైపే జనాలు మొగ్గుచూపుతున్నారు. అభివృద్ధి పనుల కోసమే సర్పంచ్ స్థానాలకు ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు.ఈ క్రమంలోనే ఖానాపూర్ మండలంలోని పాత తర్లపాడ్,మేడంపల్లి,దాసునాయక్ తండా,అడవి సారంగాపూర్ గ్రామాల సర్పంచ్ స్థానాలు ఏకగ్రీమయ్యాయి.ఆయా గ్రామాల్లో పోటీ చేసే సర్పంచ్,వార్డు సభ్యులను ఏకగ్రీవం చేసుకున్నారు.ఈ మేరకు ఆయా గ్రామాల్లో మిగతా పోటీదారులు నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకున్నారు.ఈ సందర్భంగా మేడంపల్లి సర్పంచ్ స్థానానికి గుగ్లావత్ రాజు నాయక్,పాత తర్లపాడ్ స్థానానికి పడిగెల మల్లారెడ్డి,దాసునాయక్ తండా స్థానానికి గుగ్లావత్ రాజు నాయక్,పాత తర్లపాడ్ స్థానానికి తారాబాయి,అడవి సారంగాపూర్ స్థానానికి అంకుశ్ రావు పటేల్,లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గ్రామాల్లో వార్డు స్థానాలు సైతం ఏకగ్రీవాలు అయినట్టు గ్రామస్థులు తెలిపారు.ఆయా గ్రామాల్లో అన్ని పార్టీల నాయకులు,గ్రామస్థులు ఏకగ్రీవాలకు కృషి చేసుకుని ఐక్యతను చాటుకున్నారు.



## ఎన్నికల సామాగ్రిని పరిశీలించిన జిల్లా పరిషత్ కార్యనిర్వహణ అధికారి



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం రోజున గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన సామాగ్రిని జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహన అధికారి శంకర్,ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఎలక్షన్ మెటీరియల్ ప్రతి గ్రామానికి సరైన సమయంలో అందజేసి ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని అన్నారు.ఎన్నికలకు సంబంధించిన విషయాలను అధికారులకు సిబ్బందికి సూచించారు.అంతకు ముందు మండల పరిషత్ కి వచ్చిన జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహన అధికారిని సన్మానించడం జరిగిందని ఎంపీడీవో రమాకాంత్,ఎంపీఓ రత్నాకర్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## లోపాలు ఉన్న పిల్లలు భవిత సెంటర్‌ను ఉపయోగించుకోవాలి



ఎంపీడీవో తిరుమల

**ప్రజాపక్షం/మోర్తాడ్:** మోర్తాడ్ మండల కేంద్రంలోని భవిత సెంటర్‌లో ప్రపంచ వికలాంగుల దినోత్సవ పురస్కరించుకొని బుధవారం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల విద్యశాఖ అధికారి డి.సమ్మిరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.తిరుమల, పాల్గొని లోపాలు ఉన్న పిల్లలు భవిత్ సెంటర్‌ను ఉపయోగించుకొని ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సౌకర్యాలను పొందాలని అన్నారు. అలాగే అర్హులైన వారు తప్పనిసరిగా సదరం సర్టిఫికెట్ తీసుకోవాలని తెలియచేశారు. వివిధ లోపాలున్న పిల్లల తల్లిదండ్రులు ఎలాంటి నిరాశకు గురికావద్దని అని సదుపాయాలు ఉన్న భవిత సెంటర్‌ను ఉపయోగించుకోవాలని ఎంపీడీవో తిరుమల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సమ్మిరెడ్డి, ఎంపీడీఓ తిరుమల, ఐఈఆర్‌పిఎన్ ప్రేమ, స్వరూప, ఫిజియోథెరపిస్టో డి. అఖిల విద్యార్థుల తల్లిదండ్రులు, ఎమ్మార్పీ సిబ్బంది పాల్గొన్నారు.

## నామినేషన్లు పరిశీలన

**ప్రజాపక్షం/నందిపేట్ :** నందిపేట్ మండలంలోని వన్నెల్ గ్రామానికి రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు శ్యామ్ లాల్ వచ్చారు. సర్పంచ్ నామినేషన్ వార్డు మెంబర్ల నామినేషన్లు తనిఖీ చేశారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ పత్రాలు పరిశీలించారు. ఆయన వెంట అధికారులు ఉన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. బిజెపి పట్టణ అధ్యక్షుడు రావుల రాము మాట్లాడుతూ పిచ్చి పట్టిన విధంగా మన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నాడు మన హిందూ దేవి దేవతలను కించపరిచే విధంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి నీకు దమ్ము ధైర్యం ఉంటే ఇరత మతస్తుల దేవి దేవతలను కించపరిచే విధంగా మాట్లాడు చూద్దాం మా సనాతన ధర్మం చెప్పేది ఒకటి సర్వేజనా సుఖినోభవంతు అందరూ బాగుండాలి అని కోరుకునే ధర్మం నా సనాతన ధర్మం హిందువుల జోలికి మా హిందూ దీవి దేవతల జోలికి వస్తే కేసీఆర్కు పట్టిన గతి నీకే పడుతుంది మా హిందువుల జోలికి వచ్చిన మా హిందు దేవి దేవతల జోలికి వచ్చిన వాళ్లు పాతాళానికి పోవాల్సిందేన వచ్చే స్థానిక ఎన్నికలలో హిందూ తగిన బుద్ధి చెప్తారు.ఖబర్దార్ అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రావుల పోశెట్టి కసరోల్ల ప్రవీణ్ గాలి రాజు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



**ప్రజాపక్షం/బోధన్:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బోధన్ పట్టణంలోని భవిత కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాకాసిపేట్ ప్రధానోపాధ్యాయులు సందీప్ ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను క్రమం తప్పకుండా భవిత కేంద్రానికి తీసుకువస్తూ, వారికి అందిస్తున్న సేవలను మరింతగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఉపాధ్యాయురాలు పద్మ మాట్లాడుతూ.. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు కేంద్రంలో ప్రతిరోజు ఫిజియోథెరపీ, ప్రత్యేక పాఠ్యాంశాల బోధన జరుగుతోందని అన్నారు. ఈ సందర్భంగా 30మంది విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ లంక రవి, సిఆర్పీ విజయ్, కొయ్యాడ శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాజలక్ష్మి, రజనీ, బాలలక్ష్మి, కో ఆర్డినేటర్ నగేష్, సిఆర్పిలు దేవానంద్, యూసుఫ్, విజయ, రమేష్, శివానంద, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలి

## మండల విద్యాధికారి పి.సదానందం

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** దివ్యాంగులమని దిగులు చెందకుండా ప్రభుత్వం అందించే సౌకర్యాలు వినియోగించుకుంటూ మనోనిబ్బరం ఆత్మ విశ్వాసం తో ముందుకు సాగుతూ జీవించాలని దిలావార్‌పూర్ మండల విద్యాధికారి పి.సదానందం అన్నారు.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి దివ్యాంగులను వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు.విద్యాశాఖ తరుపున ప్రత్యేకావసరాలు గల పిల్లలకు మండల కెంద్రంలో భవిత కేంద్రం నడుపబడుతున్నదని,ప్రతి బుధవారం ఫిజియోథెరఫి,స్పీచ్ థెరఫి నిర్వహించ బడుతుందని చెప్పారు.పాఠశాలకు వచ్చి ప్రతి వికలాంగ బాలికకు నెలకు 200 రూ స్కాలర్షిప్ ఇవ్వబడుతుందని చెప్పారు.అవసరమైన వారికి మైనర్ శస్త్రచికిత్సలు ఉచితంగా చెయబడుతాయని చెప్పారు. దివ్యాంగ పిల్లలు పుట్టడం శాపంగా భావించ కూడదని వారికి అన్ని రకాల అవకాశాలు కల్పిస్తు ఎదుగడానికి కృషి చెయాలని తల్లిదండ్రులకు సూచించారు.దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగులకు వారి తల్లిదండ్రులకు నిర్వహించిన ఆటల పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి.ఈ కార్యక్రమంలో ఎల్.వి.ప్రసాద్ ఐ.కె.ర్,రీహాబిలిటేషన్ కో ఆర్డినేటర్ సాయన్న పాల్గొని దివ్యంగా విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సహితవిద్య ఉపాధ్యాయులు జె.దయానంద్,బి.లావణ్య,ఐ.ఇ.ఆర్.పి దీపిక,కె.రవి,పాఠశాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మమత, ఉపాధ్యాయులు వామనరావు, సాయన్న,అమృత్,నరేందర్, రమేష్ గంగమోహన్, శేఖర్, కపిల్, గజేందర్, శ్రీప్రియ, గంగరాణీ, పద్మావతి,స్వప్న,బోధనేతర సిబ్బంది రమేష్, సుజాత తదితరులు పాల్గొన్నారు.



# బాపు నగర్‌లో కొత్త చరిత్ర

### సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ఏకగ్రీవం

**ప్రజాపక్షం/ఎడపల్లి :** గ్రామాభివృద్ధి ధ్యేయంగా ఏక తాటిపై నిలిచిన నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం లోని బాపునగర్ గ్రామస్తులు స్థానిక సంస్థల ఎన్నికల్లో అరుదైన ఘనత సాధించారు. సర్పంచ్ స్థానంతో సహా మొత్తం 8వార్డులకు కూడా ఎన్నికలు లేకుండానే పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**ఎస్సీ మహిళా సర్పంచ్‌గా నగునూరి అనురాధ ఏకగ్రీవం**

భాపునగర్ ఎస్సీ మహిళలకు రిజర్వ్ అయిన సర్పంచ్ స్థానానికి, ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న నగునూరి అనురాధ ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఆమె ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనురాధ నామినేషన్ వేయడం, అది ఏకగ్రీవం కావడం వెనుక కాంగ్రెస్ పార్టీల నాయకుల వ్యూహాత్మక చర్చలు, ముందస్తు ఒప్పందాలు ప్రధాన పాత్ర పోషించాయి.

**ఏకగ్రీవానికి దారి తీసిన ఐక్యత...**

ఈ ఎన్నిక ప్రత్యేకత, సర్పంచ్‌తో పాటు మొత్తం 8 వార్డు మెంబర్ స్థానాలకు కూడా ఒక్కో అభ్యర్థి మాత్రమే నామినేషన్లు సమర్పించారు. ఒక్క వార్డుకు కూడా రెండో నామినేషన్ రాలేదు. దీంతో ఎన్నికల సంఘం నుంచి అధికారిక ప్రకటన వచ్చిన వెంటనే బాపునగర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం మొత్తం ఏకగ్రీవంగా కొలువుదీరినట్లు నిర్ధారించుకున్నారు. ఈ పరిణామం గ్రామంలోని ప్రజల మధ్య ఉన్న పటిష్టమైన ఐక్యతకు, సామరస్యానికి నిదర్శనమని పెద్దలు అభిప్రాయపడుతున్నారు.

కాంగ్రెస్ నాయకులు ముందస్తుగా చర్చలు జరిపి, అభ్యర్థుల మధ్య ఎలాంటి వివాదాలకు తావు లేకుండా కేవలం గ్రామాభివృద్ధిని లక్ష్యంగా చేసుకొని ఈ ఏకగ్రీవ ఒప్పందంకు వచ్చారు. ఈ రాజకీయ ఒరవడి బోధన్ నియోజకవర్గంలోనే ఒక కొత్త ఆదర్శాన్ని సృష్టించింది. ఎన్నికల గందరగోళం, వివాదాలు లేకపోవడంతో గ్రామస్తులు శాంతియుతమైన పండుగ వాతావరణాన్ని సృష్టించి తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు..**

నూతన సర్పంచ్, నగునూరి అనురాధతో పాటు ఎనిమిది మంది వార్డు సభ్యులు గ్రామాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని హామీనిచ్చారు. ఎన్నికల అధికారులు ఏకగ్రీవ పత్రాలను వారికి అందచేశారు.

ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన పాలకవర్గాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్, జైతాపూర్ సోసైటీ ఛైర్మన్ నారాయణ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఈరంటి లింగం కలిసి వారికి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు, నూతన పాలకవర్గం గ్రామస్తులను కలిసి తమ ధన్యవాదాలు తెలియచేయగా, బాపునగర్‌లో ఏకగ్రీవ సంబరాలు జరుపుకున్నారు. ఈ విజయం ఇతర గ్రామాలకు కూడా మార్గదర్శిగా నిలుస్తుందని అందరూ ఆశిస్తున్నారు.

## రైస్ మిల్ ఫిట్టర్లకు కనీస వేతనాలు అమలు చేయాలి

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** రైస్‌మిల్ పరిశ్రమలో పనిచేస్తున్న మిల్ ఆపరేటర్లు కనీస వేతనాలకు నోచుకోకుండా శ్రమ దోపిడికి గురవుతున్నారని, గత వేతన ఒప్పందం అక్టోబర్ 31తో ముగిసినా, నవంబర్ ఒకటో తేదీ నుంచిపెరిగిన వేతనాలు అమల్లోకి రావలసిన అవసరముందని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య అన్నారు. బుధవారం ఏఐటియుసి కార్యాలయంలో రైస్ మిల్ పరిశ్రమలో పనిచేసే ఫిట్టర్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైస్ మిల్లుల్లో యాజమాన్యాలు పని గంటలు సరైన పద్ధతిలో అమలు చేయడం లేదని ఇది కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబించడమే అని అన్నారు. కానీ నవంబర్ మాసం నుండి యాజమాన్యం నూతన వేతన చట్టం ప్రకారం పెంచకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. కార్మికులకు ప్రభుత్వ చట్ట ప్రకారం రావలసిన హక్కుల సాదన కోసం, కనీస వేతనాలు పెంచుకోవాలని, డిఏ అమలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సురెన్సు సౌకర్యాలు సాధించుటకు, సంవత్సరానికి రెండు జతల బట్టలతో పాటు పండగ బోనస్ సాధించుకోవడానికి కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. యాజమాన్యం సానుకూలంగా స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. అనిల్, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు డి.చక్రపాణి, యూనియన్ నాయకులు సాయిలు, తిరుపతిరెడ్డి, జాఫర్, బసప్ప, శివకుమార్, లాయక్, రమేష్, గంగాధర్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సాలూరలో దత్త జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/బోధన్ :** బోధన్ నియోజకవర్గం సాలూర మండల కేంద్రంలో బుధవారం దత్త జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దత్త జయంతి పురస్కరించుకొని వంకాయల లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో భక్తులు విచ్చేసి దత్తాత్రేయ స్వామిని దర్శించుకున్నారు. అర్చకులు తిప్పయప్పా వేద మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా భక్తుల కొరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మారుతి, ముకుంద రావు, దత్తాత్రి, ఆంజనేయులు, కుమ్మరి జలయ్య, మోకయ్య భక్తులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సేవలో రోటరీ క్లబ్

### నిజామాబాద్ రోటరీ సర్వీసెస్ ట్రస్ట్‌కు తన ట్రస్ట్ ద్వారా రూ. 2 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించిన ఎమ్మెల్యే




**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** రోటరీ క్లబ్ చేస్తున్న సేవ దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు తీసుకొని వస్తుందని, దివ్యాంగులకు కృత్రిమ కాలును అమర్చి వారిలో నూతన ఉత్తేజాన్ని కల్పిస్తున్న రోటరీ ట్రస్ట్ వారి సేవ అభినందనీయమని నిజామాబాద్ అర్బన ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్య నారాయణ గుప్తా అన్నారు. బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్, రోటరీ క్లబ్ ఆఫ్ జగిత్యాల సెంట్రల్ సంయుక్త ఆధ్వర్యంలో నిజామాబాద్ రోటరీ సర్వీసెస్ ట్రస్ట్ వారిసహకారంతో ఉచిత కృత్రిమ కాలు పంపిణీ శిబిరం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలోముఖ్య అతిథిగా పాల్గొని దివ్యాంగులకు కృత్రిమ కాలను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోటరీ క్లబ్ ట్రస్ట్ వారు 2009 నుండి సేవ కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ట్రస్టు ద్వారా దివ్యాంగులకు కృత్రిమ కాలును అమర్చి వారిలో నూతన ఉత్తేజాన్ని కల్పిస్తున్నందుకు అభినందనీయమని అన్నారు. దివ్యాంగులకు మానవతా దృక్పథంతో అందరు సహాయ సహకారాలు అందించాలన్నారు. నిజామాబాద్ రోటరీ సర్వీసెస్ ట్రస్ట్‌కు ప్రతి సంవత్సరం తన ట్రస్ట్ ద్వారా రూ. రెండు లక్షలు ఆర్థిక సహాయం అందిస్తానని ప్రకటించారు. దివ్యాంగుల కొరకు తన ట్రస్ట్ ద్వారా ఎటువంటి సహాయ సహకారాలైన అందించడానికి ముందుంటానని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఆర్‌సిటి ఛైర్మన్ ఆకుల అశోక్, అద్యక్షులు శ్యాం అగర్వాల్, కార్యదర్శి గోవింద్ జవహర్, కోశాధికారి జుగల్ రాజు, బిజెపి నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## వీడియోలకు రేటింగ్ పేరుతో సైబర్ మోసం

### రూ.25,600 కోల్పోయిన రైతు

**ప్రజాపక్షం/ఎడపల్లి :** ఆన్‌లైన్ గేమింగ్ పేరుతో అధిక మొత్తంలో డబ్బు సంపాదించ్చని ఆశపడి, బీఎంబీ అనే నకిలీ యాప్‌లో పెట్టుబడి పెట్టిన ఓ రైతు సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకొని సుమారు రూ. 25,600 కోల్పోయాడు. స్నేహితుడి ద్వారా వచ్చిన వాట్సాప్ మెసేజ్‌ను నమ్మి, తన కష్టార్జితాన్ని మోసగాళ్లకు సమర్పించుకున్నానని తెలుసుకొని బాధితుడు సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మారం గ్రామానికి చెందిన పూస హన్మండ్లు ఆయన స్నేహితుడు జి.శంకర్ వాట్సాప్ ద్వారా బీఎంబీ అనే ఆన్‌లైన్ గేమ్ గురించి మెస్సేజ్ పంపాడు. ఈ యాప్‌లో వీడియోలకు 5స్టార్ రేటింగ్ ఇస్తే డబ్బులు వస్తాయని ఆశ చూపాడు. దీంతో బాధితుడు హన్మండ్లు గత నెల ఏడున బీఎంబీ యాప్‌ను తన మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకున్నారు. యాప్‌లో చేరడానికి వీడియోలు చూడటానికి గాను మొదట రూ. 18,600చెల్లించి రిఛార్జ్ చేసుకున్నారు. ఆరు రోజుల పాటు వీడియోలు చూస్తూ రేటింగ్ ఇస్తూ ఉన్నారు. అనంతరం గత నెల 13న స్నేహితుడు శంకర్ మళ్లీ హన్మండ్లుకు బీఎంబీ యాప్ సమావేశంలో విత్ డ్రాయల్, ఆర్‌బీఐ విచారణ నిమిత్తం అదనంగా రూ. 7వేలు చెల్లించాల్సి ఉందని తెలిపారు. అప్పటికే పెట్టిన పెట్టుబడి వెనక్కి వస్తుందన్న ఆశతో బాధితుడు మరో రూ. ఏడు వేలు కూడా బీఎంబీ యాప్‌కు చెల్లించారు. మొత్తం రూ. 25,600చెల్లించిన తరువాత, ఇటీవల హన్మండ్లు సోషల్ మీడియాలో నిజామాబాద్ సిపీ వాట్సాప్ స్టేటస్ ద్వారా బీఎంబీ యాప్ పూర్తిగా నకిలీదని, మోసపూరితమైనదనే విషయాన్ని తెలుసుకున్నారు. దీంతో తాను మోసపోయానని గ్రహించిన రైతు హన్మండ్లు వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్నేహితుడి ద్వారా నమ్మి భారీగా నష్టపోయినట్లు బాధితుడు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. వీడియోలకు రేటింగ్ ఇవ్వడం, లైక్ చేయడం, షార్ట్ టాస్కులు పూర్తి చేయడం వంటి పేర్లతో కొత్త పంథాలో సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని తెలియని లింకులు ఆకర్షణీయమైన మేసేజ్‌లు వస్తే నమ్మవద్దని, ఆన్‌లైన్ పెట్టుబడుల విషయంలో పూర్తి స్థాయిలో విచారించుకోవాలని పోలీసులు ప్రజలకు సూచించారు.

## మోర్తాడ్‌లో ప్రారంభమైన ఎన్నికల కోలాహలం

**ప్రజాపక్షం/మోర్తాడ్ :** రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన షెడ్యూల్ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ బుధవారం మోర్తాడ్ మండల కేంద్రంలో ఎన్నికల సందడి ప్రారంభమైంది. మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధించి సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు బుధవారం రోజు ఉదయం నుంచి అభ్యర్థులు తమ తమ మద్దతుదారులతో కలిసి నామినేషన్ పత్రాలు సమర్పించేందుకు కార్యాలయానికి చేరుకున్నారు. వారి వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పలు గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులుగా తమ నామినేషన్ దాఖలు చేశారు.

### బెదిరింపులు పాల్పడి ఒకే నామినేషన్ వేస్తే అట్టి ఎన్నిక రద్దు

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** మండలంలోని సుదర్శన్ నగర్ తండా జీపీ, సంతోష్‌నగర్ తండా జీపీలలో ఏకగ్రీవంగా ఎన్నికలు నిర్వహించటం జరుగుతున్న నేపథ్యంలో ఎంపిడిఓ, తహసీల్దార్, ఎస్సై ఆధ్వర్యంలో టీం ఆయా గ్రామాలను సందర్శించి ప్రజలకు ఓటు విలువ, ఎన్నికల నిబంధనలు తెలియజేసి వేలం పాట ద్వానా గాని భయ బ్రాంతులకు గురి చేసి గాని లేదా సంఘం వీడీసీ తీర్మానం ద్వారా ఒకే నామినేషన్ వేస్తే ఎన్నికలు సంఘం నిబంధనల మేరకు చెల్లవని, జిల్లాస్థాయి మానిటరింగ్ కమిటీ ద్వారా కూడా విచారణ జరిపి ఎన్నికల ప్రకటన చేయటం జరుగుతుందని గ్రామస్తులకు అవగాహన కల్పించామన్నారు. సమావేశంలో ఎంపీడీఓ గంగుల సంతోష్‌కుమార్, తహసీల్దార్ షబ్బీర్, ఎస్సై సందీప్ పాల్గొన్నారు.

## ఎన్నికల విధులను పక్కాగా నిర్వహించాలి

### గుత్పలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను తనిఖీ చేసిన కలెక్టర్

**ప్రజాపక్షం/మాక్లూర్ :** ఎన్నికల కమీషన్ నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బంధీగా చేపట్టాలని ఎన్నికల విధుల పట్ల జాగరూకతతో వ్యవహరించాలని కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి సూచించారు. మండలంలోని గుత్ప గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను కలెక్టర్ తనిఖీ చేశారు. నామినేషన్ ఫారంలు, రిజిస్ట్రర్లను పరిశీలించారు. మొదటి రోజు సర్పంచ్, వార్డు స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన తదితర ప్రక్రియలు పకడ్బంధీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సర్పంచ్, వార్డు స్థానాలకు వచ్చిన నామినేషన్ల వివరాలను వెంట వెంటనే రోజు వారిగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. అభ్యర్థులు అన్ని వివరాలతో నామినేషన్ పత్రాలను దాఖలు చేసేలా హెల్ప్‌డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని సందేహాలు నివృత్తి చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి కట్టుబడి గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రశాంత వాతావరనంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని, క్షేత్రస్థాయిలో ఎన్నికల సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.

## కుర్నపల్లిలో పొలం గొడవ.. వ్యక్తికి తీవ్ర గాయం

ప్రజాపక్షం/ఎడపల్లి ః గ్రామంలోని ఖాళీ స్థలం విషయంలో తలెత్తిన ఘర్షణలో ఓ వ్యక్తి తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన 2వ తేదిన కుర్నపల్లిలో చోటుచేసుకుంది. ఎడపల్లి మండలంలోని కుర్నపల్లి గ్రామానికి చెందిన త్యాపల రాజు బుధవారం చేసిన పిర్యాదు మేరకు వివరాలు వెల్లడయ్యాయి. రాజుకు చెందిన ఖాళీ స్థలానికి అనుకొని ఉన్న షేక్ బాబు ఇంట్లో, షేక్ బాబు తన ఇంటి వైపు మట్టిని తిప్పుతుండగా ఈ గొడవ మొదలైంది. రాజు తన స్థలంలో నింపుకున్న మట్టిని షేక్ బాబు తమ వైపు తిప్పుతుండటంతో సమస్య తలెత్తింది. దీనిని గమనించిన రాజు భార్య సుజాత, షేక్ బాబును ప్రశ్నించడానికి వెళ్లింది. ఈ క్రమంలో వారిద్దరి మధ్య మాటమాట పెరిగి గొడవకు దారితీసింది. గొడవ తీవ్ర రూపం దాల్చడంతో షేక్ బాబు, రాజును దుర్భాషలాడటం మొదలు పెట్టాడు. ఒక్కసారిగా తలపైన గట్టిగా కొట్టాడు. ఈ దాడిలో రాజు తలకు తీవ్ర గాయమై రక్తస్రావం కావడంతో, చికిత్స నిమిత్తం అతడిని ఆస్పత్రికి తరలించారు. చికిత్స అనంతరం త్యాపల్ల రాజు పోలీస్ స్టేషన్‌లో షేక్‌బాబు, షేక్ హబీబ్‌లపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## యాసంగికి సిద్ధం అవుతున్న రైతాంగం

**ప్రజాపక్షం / నందిపేట్ :** ఖరీఫ్ కోతలు అయిపోయాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పూర్తిగా అమ్మకాలు అయి రైతుల ఖాతాల్లోకి చేరుకున్నాయి. రైతన్నలు పంట పొలాల్లోకి వెళ్లి చదును చేయించడం, దుక్కులు చేసుకొని నారుమళ్ళు సిద్ధం చేసుకునే పనిలో పడ్డారు. బోరుబావుల వద్ద వారం రోజుల క్రితమే నారుపోశారు. కరెంటు పనులు, ఒడ్డులు పోసుకొని నాట్లకు సిద్ధం అవుతున్నారు. చలి ఎక్కువగా ఉండడంతో రైతులు పనులు ఆలస్యం చేస్తున్నారు. ఈ మధ్యనే సర్పంచ్ ఎన్నికలు రావడంతో అందరు బిజీ అయ్యారు. ఎన్నికలు కాఆనే నాట్లు వేయాలని వేచి చూస్తున్నారు. ఇంకాసహకార సంఘాలలో ఎరువులు రాకపోవడంతో ఎదురుచూస్తున్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లోనికి చేరికలు

**ప్రజాపక్షం/కొల్చారం:** కొల్చారం మండలం లోని అప్పాజీపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ యాదయ్య, ధనరాజ్, తిమ్మక్క పల్లి గోపాల్ ఆధ్వర్యంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మా రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ యాదయ్య మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని బి ఆర్ ఎస్ పార్టీ తోనే అభివృద్ధి ఉన్నారు.
ఫోటో: తాసిల్దార్ దత్తారెడ్డి

## ప్రచార వాహనాలకు అనుమతి తప్పనిసరి: తహసీల్దార్ దత్తారెడ్డి

**పక్షం/రేగోడ్:** గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రచారానికి అనుమతి తప్పనిసరి గా అనుమతి తీసకొవలని తాసిల్దార్ దత్తారెడ్డి బుధవారం అన్నారు ఆటో జీబు కారు గుర్తులతో ప్రచారం చేస్తే సీజ్ చేస్తామని అన్నారు అనుమతి తీసకొని ప్రచారంకు వాడుకోవచ్చని అన్నారు ఎన్నికల నిబంధనలు పాటిస్తూ అభ్యర్థులు ప్రచారం చేయాలని అన్నారు

## టిపిసిసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌ని కలసిన మోచి సంఘం నాయకుడు

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** మోచి సంఘం సమస్యల పరిష్కారం, కమిటీ హాల్ నిర్మాణం కోసం సహాయం చేయాలని టీపీసిసి రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ ,మాజీ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాష్ రెడ్డి రవిదాస్ మోచి సంఘం సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు మార్కుంది సంగారెడ్డి జిల్లా టౌన్ ప్రసిడెంట్ కనేరి సీతారాం ఆధ్వర్యంలో జగ్గారెడ్డిని ఇంటి వద్ద కలిసి రవిదాస్ మోచి సంఘం వారి తమ యొక్క లేటర్ ప్యాడ్ ద్వార రవిదాస్ మోచి సంఘం సభ్యులు తమ సమస్యల పరిష్కారానికి విన్నవించడం జరిగింది. ,వీరు కమిటీ హాల్ గురించి తూర్పు జయ ప్రకాశ్‌రెడ్డితో చర్చించారు. జగ్గారెడ్డి సానుకూలంగా కమిటీ హాల్ స్థలం ఇవ్వడానికి సుముఖం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా నాయకులు ,సంగారెడ్డి పట్టణ నాయకులు , రమేష్ ,దేవరాజ్, ఉమా శంకర్, పులి , సుభాష రాజు, బాలరాజ్, శ్రీను చిన్ని మనోహర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**ప్రజాపక్షం/కొల్చారం:** మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కరెంటు రాజా గౌడ్ తల్లి భాగమ్మ గత రెండు రోజుల క్రితం మృతి చెందిన విషయం తెలుసుకున్న నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి బుధవారం కొల్చారం గ్రామానికి చేరుకుని రాజగౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు. అదైర్య పడొద్దని భరోసా కల్పించారు. ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్ గుప్తా, మాజీ జడ్పీటీసీ సంతోష్, మాజీ ఎంపీపీ కాశినాథ్, నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్, దుర్గ ప్రసాద్ గౌడ్, ఆశన్న గారి అంజయ్య, నాగరాజు, పాంద్ర వెంకటేష్ షేకులు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## గాంధీ హాస్పిటల్ సూపరిటెండెంట్ కలసిన దళిత నాయకులు



**ప్రజాపక్షం/నిజాంపేట్:** రోగుల సమస్యలపై అత్యవసరంగా గాంధీ హాస్పిటల్ సూపర్డెంట్ కలసిన దళిత నాయకులు, సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్ లో బుధవారం రోజున గాంధీ హాస్పిటల్ సూపర్డెంట్ వాణి మేడం ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మాలల హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మల మైసయ్య మాట్లాడుతూ హాస్పటల్లోని రోగుల సమస్యల గురించి వివరించగా అందుకు ఆమె స్పందించి, రోగులకు ఎటువంటి సమస్యలు ఉన్న మాకు తెలియజేస్తే సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా చూస్తామని కొన్ని మా దృష్టికి రాకపోయినా మీలాంటి వారి ద్వారా సమస్యలు మాకు దృష్టికి వస్తే శాఖా పరమైన వ్యవస్థను సరి చేసేందుకు మాకు అవకాశం ఉంటుందని తెలిపారు. రోగుల పట్ల పేషెంట్ పట్ల ఎప్పటికప్పుడు ట్రీట్మెంట్ అందించడానికి రెడీగా ఉన్నామని సూపర్డెంట్ వాణి తెలపడం జరిగింది. రోగులకు సమస్యలు రాకుండా వెంటనే పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. రోగులపట్ల డాక్టర్ గాని అటెండర్ గాని వాచ్మెన్ గాని ఉసురుగా ప్రవర్తిస్తే నా దృష్టికి తేవాలని తెలిపారు. ఏ డాక్టర్ అయినా అందుబాటులోనే ఉన్నాడని ఉంటారని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ సూపర్డెంట్, దళిత బహుజన ఫ్రంట్ మెదక్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్, హాస్పిటల్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

### జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




**ప్రజాపక్షం/సంగారెడ్డి :** దివ్యాంగులు ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకుంటూ అన్ని రంగాలలో విజయాలను సాధించాలని వాల జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. జిల్లా మహిళా ,శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుదవారం కలెక్టరేట్లోని ఆడిటోరియంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేయాలని అప్పుడే వారు అనుకున్నది సాదించగలుతారన్నారు. అన్ని రంగాలలో దివ్యాంగుల సమాజంలోని వికాలాంగులకు ఎంత మాత్రం తీసిపోకుండా తమ ప్రతిభను చాటుతూన్నారని పేర్కొన్నారు. దివ్యాంగుల సంతోషంగా సమాజానికి స్పూర్తి దాయకంగా ఉండాలని సూచించారు. దివ్యాంగుల కోసం ప్రభుత్వ పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. జిల్లాలో దివ్యాంగుల పిల్లల కోసం ఐఆర్పి సెంటర్సు ఏర్పాటు చేశామని ,అన్ని వసతులతో తీర్చి దిద్దుతున్నామని వివరించారు. ఎస్మెచ్ఈ ద్వారా పీడబ్లుడి గ్రూప్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. దివ్యాంగులకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారం అందిస్తామని అన్నారు. జిల్లా స్థాయి కమిటీ సమావేశం దిగ్గులర్గా ప్రతి క్వార్టర్ నిర్వహించేలా చర్యలు చేపట్టాలని డిడబ్ల్యూ కు సూచించారు. అనంతరం అంతర్జాతీయ దివ్యాగుల దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఆయా క్రీడలలో ప్రథమ స్థానంలో గెలుపొందిన విజేతలకు వెయ్యి రూపాలయల చొప్పున నగదు బహుమతిని అందజేశారు. అంతకు ముందు దివ్యాంగుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టి కి తీసుకువచ్చారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యు ఓ లలిత కుమారి ,లీగల్ సర్వీసెస్, ఆథారిటీ సెక్రటరీ సౌజన్య సిడిపిఓలు ,దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు ప్రవీణ్ ,జుబేదా స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు ,దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచార ఖర్చులు పకడ్బందిగా నమోదు

### అభ్యర్థులు వారి ప్రతినిధులతో ఆయా తేదీలలో ప్రచార ఖర్చులతో రికార్డులతో హాజరు కావాలి

### జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు రాకేష్

**ప్రజాపక్షం/సంగారెడ్డి:** ఎన్నికల ప్రచార ఖర్చులను పోటీ చేసే అభ్యర్తులు పకడ్బందీగా స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా ఎన్నిక వ్యయ పరిశీలకులు రాకేష్ సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అభ్యర్థులు ,వారి ప్రతినిదులు పూర్తి ఖర్చుల రికార్డులతో వ్యయ పరిశీలకులు మూడుసార్లు హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. 2011 జనాబా లెక్కల మేరకు 5 వేలకు పైగా జనాభా గల గ్రామ పంచాయతీ లలో సర్పంచ్ అభ్యర్థి గరిష్ట వ్యయ పరిమితి రెండు లక్షల 50 వేల కాగా వార్డు మెంబర్లకు 50 వేల వ్యయ పరిమితి గలదని తెలిపారు. 5వేల లోపు జనాబా గల గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థికి గరిష్ట వ్యయ పరిమితి 1.5 లక్షలు , వార్డు మెంబర్ కు 30 వేలు మాత్రమేనని తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రచార నిమిత్తం ఉపయోగించే వాహనాలకు స్థానిక తహసీల్దార్ దగ్గర అనుమతి పొందాలని తెలిపారు. అనుమతి లేకుండా వినియోగించట్లయితే ఎన్నికల నిమయ నిబందనలు మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎన్నికలలో ఖర్చు చేసే ప్రచార ఖర్చులకు సంబందించి ప్రతి పైసాను తమ ఖర్చుల ఖాతాలో చూపించాలని తెలిపారు . మొదటి విడత ఎన్నికలు జరుగుతున్న సంగారెడ్డి, కంది , కొండాపూర్ , సదాశివపేట, పటాన్చెరు , గుమ్మడిదల, హత్నూర మండలాలకు సంబందించి డిసెంబర్ 4న మొదటి విడత డిసెంబర్ 6న రెండవవిడత, ,డిసెంబర్ 9న మూడవ విడతగా మూడుసార్లు అభ్యర్తుల ఖర్చుల లెక్కలని పరిశీలిస్తారని ఆయా తేదీలలో సంబందిత మండల పరిషత్ అధికారి కార్యాలయంల ఉదయం 10 నుండి 5 గంటల మద్య పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల వ్యయ పరిశీలనకు హాజరు కాని అభ్యర్థికి నోటీసులు జారీ చేయడం జరుగుతుందన్నారు. నోటీసులకు సరియైన సంజీయిషి లేనట్లయితే ఎన్నికల నియమ నిబందనలు మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు, వారి ప్రతినిధులు ఎన్నికల ఖాతా నిర్వహణ రిజిస్టర్లు సంబందిత డాక్యుమెంట్లతో పరిశీలకుల ముందు ఆయా తేదిలలో తప్పని సరిగా హాజరు కావాలని సూచించారు.

## సర్పంచ్ బరిలో 46 మంది 6 వార్డులు ఏకగ్రీవం గుర్తుల కేటాయింపులో ఆలస్యం

### మండల పరిషత్ కార్యాలయం వద్ద పడిగాపులు కాస్తున సభ్యులు ఆవేదన వ్యక్తం చేశార్డు



**ప్రజాపక్షం/రేగోడ్:** మెదక్ జిల్లా రేగోడ్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో మొదటి విడత ఉపసంహరణ ముగియడంతో రేగోడ్ మండలంలో 18 గ్రామ పంచాయతీలో గాను 46 మంది బరిలో ఉన్నారు .152 వార్డులకు గాను 313 మంది బరిలో ఉన్నారు జగ్యిరాల పోచారం ఒక్కోవాడు ఏకగ్రీవం ఏకగ్రీవం కాగా తిమ్మాపురం రెండు వెంకటాపురం రెండు వాడులు ఏకగ్రీవమయ్యాయి ఉపసంహరణ మధ్యాహ్నం 3 గంటల వరకే ముగిసిన ప్పటికీ ఐదు గంటల వరకు గుర్తుల కోసం మండల పరిషత్ అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు గుర్తుల కోసం మండల పరిషత్ కార్యాలయం వద్ద పడికాపులు కాస్తు ఆవేదన వ్యక్తం చేశారు

## భాదిత కుటుంబ సభ్యులకు పరామర్శ

### సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** భాదిత కుటుంబ సభ్యులను సంగారెడ్డి నియోకవర్గ సభ్యులు చింతా ప్రభాకర్ పరామార్శించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు. సంగారెడ్డి పట్టణంలోని 24 వార్డు ఎంఐఎం మాజీ కౌన్సిలర్ అజ్జు తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలిసుకున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మంగళవారం వారి నివాసం వెళ్లి పరామర్శించారు. అనంతరం మాజీ ఎఎంఐ డైరెక్టర్ పరుశురాం తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గుడుపల్లి గ్రామాలోని వారి కుటుంబ సభ్యులను కలసి వారికి దైర్యం చెప్పారు. కార్యక్రమంలో సంగారెడ్డి బీఆర్ఎస్ పార్టీ పట్టణ అద్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు పట్టణ బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి పేరమళ్ల నర్సింలు పార్టీ నాయకులు జివి శ్రీనివాస్ అజ్జు, అంజనేయులు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## మునిపల్లి నామినేషన్ సెంటర్ సందర్శన

### సంగారెడ్డి డిఎస్పి సత్తయ్య



**ప్రజాపక్షం/ మునిపల్లి :** గ్రామ పంచాయతీ ఎలక్షన్ నామినేషన్ సెంటర్‌ను సంగారెడ్డి డిఎస్పి సత్తయ్య సందర్శించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి డిఎస్పిమాట్లాడుతూ మండలంలోని రౌడీ షీటర్లను ,ట్రబుల్ మంగర్లను 120 మందికి పైగా ఎమ్మార్వో మునిపల్లి ముందు బైండ్ ఓవర్ చేసినారు. ఇంకా ఎలక్షన్ అయిపోయేంత వరు ఎవరైనా అలజడ్లను ,షేక్ వార్తలను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని డిఎస్పితెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్ పి వెంట కొండాపూర్ , సర్కిల్, ఇన్స్పెక్టర్ సుమన్ కుమార్ సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్, నాయక్ ఉన్నారు.